

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 283 సోమవారం 12 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



ఏపీలో ఘనంగా

దసరా నవరాత్రి ఉత్సవాలు

వివిధ అలంకరణల్లో దర్శనమిస్తున్న అమ్మవార్లు

రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి

అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు

పదిరోజుల పాటు అమ్మవార్లు విశేష అలంకరాల్లో దర్శనం ఇవ్వనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రులు


అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. పదిరోజుల పాటు అమ్మవార్లు - మిగతా3లో



విజయవాడ ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలి

- ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఎం ఆదేశం
- దసరా సామాన్యుల పండుగలా జరగాలి, వీఐపీలదిగా కాదని స్పష్టం
- అక్టోబర్ 13 నుంచి జాతీయ స్థాయి సరస్ మేళాకు పకడ్బందీ ఏర్పాట్లు
- విజయవాడ ఉత్సవ్ 2.0తో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని సూచన
- రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులతో సీఎం సమీక్ష



విజయవాడ

విజయవాడలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, త్వరలో ప్రారంభం కానున్న జాతీయ స్థాయి సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ 2.0లను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ భారీ కార్యక్రమాల విజయానికి దేవాదాయ, పర్యాటక శాఖలతో పాటు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులతో శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. దసరా ఉత్సవాలు సామాన్యుల పండుగలా జరగాలని, వీఐపీల కోసం కాదని సీఎం స్పష్టం చేశారు. "ఇంద్రకీలాద్రి ఉత్సవాలు సామాన్యుల దసరాగా ఉండాలి, వీఐపీల దసరాగా కాదు. దీనికి అన్ని వర్గాలు సహకరించాలి" అని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో, వారి రాక వల్ల సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. వీఐపీల రాకతో విధించే ట్రాఫిక్ ఆంక్షల గురించి ప్రజలకు ముందుగా తెలియజేయాలని, వారి ఇబ్బందులను తగ్గించేందుకు - మిగతా3లో



ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

- 25 నగరాలకు మెట్రో సేవలు
- 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- చెన్నై విమానాశ్రయంలో ప్రధానికి ఘన స్వాగతం
- 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయి
- తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి
- పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది
- రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం.

ఆర్థిక నేరాల కేసుల నుంచి

తప్పించుకునేందుకే జగన్ కాలయాపన

- జగన్ అందుకే తప్పుడు కథనాలు, కార్టూన్లతో తప్పుదోవ పట్టిస్తున్నారు: మంత్రి కొల్లు రవీంద్ర
- ఈడీ విచారణకు రాజకీయ రంగు పులుముతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ
- వివేకా హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని తీవ్ర విమర్శలు
- అవినీతి సొమ్ముతో పెట్టిన సాక్షి పత్రికతో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కేసుల విచారణ వేగవంతం చేసి నిజాలు బయటపెట్టాలని మంత్రి రవీంద్ర డిమాండ్



విజయవాడ

వాస్తవాలను పక్కదారి పట్టించి, వాటిని రాజకీయంగా వాడుకోవడమే జగన్ రాజకీయ నీతి అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తనపై ఉన్న ఆర్థిక నేరాల కేసుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ ఎదుటివారిపై నిందలు - మిగతా3లో



ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి

- ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు
- ఢిల్లీలో అనవసర బారికేడ్ల తొలగింపునకు సుప్రీంకోర్టు ఆదేశం
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్ప మెట్రో, రైలు సేవలు ఆపవద్దని సూచన
- శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ
- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం



ఆ చట్టాన్ని సవరించాల్సిందే

- పరీక్షల రోజుల్లో ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతులు నిలిపివేయాలి
- ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ కమిటీ
- ఎన్‌టీఏలో సంస్కరణలు, దాని బలోపేతంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సూచనలు
- 'ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం 15 నిమిషాల అదనపు సమయం'
- మోదీ సర్కార్ అహంకారం వీడాలి : కాంగ్రెస్

అడవితల్లి బాట లక్ష్యం అదే

- గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా నిధుల కేటాయించాము
- అడవితల్లి బాట 2.0 ద్వారా రూ.2,052 కోట్లతో 2,569 పనులకు శ్రీకారం
- రంపచోడవరం నియోజకవర్గం కాకవాడ గ్రామసభలో కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్



అమరావతి

రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ముఖ్యంగా యువత భాగస్వాములై గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కాకవాడలో అడవితల్లి బాట 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించి, వాటిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. రహదారుల నిర్మాణం ద్వారా గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, రవాణా, - మిగతా3లో



ప్రభుత్వం భయపడుతోంది

- అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది
- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోంది
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశాం
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోంది
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషం
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

అడవితల్లి బాట లక్ష్యం అదే

-మొదటిపేజీ తరువాయి

మార్కెట్ సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పీఎం-జన్మన్, పీఎంజీఎస్‌వై-4, ఉపాధి హామీ పథకాల సమన్వయంతో 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించాం. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పోలవరం, శ్రీకాకుళం, విజయనగరం, నంద్యాల, ఏలూరు జిల్లాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ కార్యక్రమం కింద 858 గిరిజన ఆవాసాలకు 1,662 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి రూ.1,406 కోట్లతో పనులు చేపట్టాం. ఇదే స్ఫూర్తితో అడవితల్లి బాట 2.0 ద్వారా మరో 1,341 ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనల నిర్మాణం కోసం రూ.2,052 కోట్లతో మొత్తం 2,569 పనులను మంజూరు చేశాం.

2018లో చేపట్టిన పోరాట యాత్ర సందర్భంగా ఉత్తరాంధ్ర ఏజెన్సీ ప్రాంతాల్లోని అనేక గిరిజన గ్రామాలను సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను. రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి ఎంత దూరంగా ఉన్నాయో అర్థం చేసుకున్నాను. అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాం. అయితే, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం సాధారణ గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే ఎంతో క్లిష్టమైన ప్రక్రియ. కొండల మధ్య కిలోమీటర్ల మేర మార్గాలను ఏర్పాటు చేయడంతోపాటు, భారీ బండరాళ్లను తొలగించాలి. అవసరమైన చోట రాక్ కట్టింగ్, కంట్రోల్ బ్లాస్టింగ్ చేపట్టాలి. కొండ వాలులను స్థిరపరిచి, రహదారికి పటిష్ఠమైన పునాది వేసిన తర్వాత గ్రావెల్, ఇతర పొరలను ఏర్పాటు చేసి బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంటుంది.



83 వేల మంది రైతులకు లబ్ధి

గిరిజన కుటుంబాలకు స్థిరమైన ఆదాయాన్ని కల్పించి, వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఉద్యానవనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉపాధి హామీ, పీబీ-జీ రామ్ జీ పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో 85 వేల ఎకరాల్లో ఉద్యానవనాలను అభివృద్ధి చేసి, సుమారు 83 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చాం. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ సాగును ప్రోత్సహించడంతో పాటు, కాఫీ తోటలకు నీడనిచ్చే సిల్వర్ ఓక్ వంటి మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నాం. అలాగే, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాం. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు సుంకరమెట్ట కాఫీ తోటల్లో వుడెన్ బ్రిడ్జి, కానోపీ వాక్‌లను నిర్మించాం. మారేడుమిల్లిలో 11 హెక్టార్ల విస్తీర్ణంలో అరోమా కానోపీ వాక్, ట్రెక్కింగ్ వంటి కార్యకలాపాల ద్వారా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నాం. నల్లమలలో జంగిల్ సఫారీని అభివృద్ధి చేయడం ద్వారా చెంచు గిరిజన కుటుంబాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నాం. మైదాన ప్రాంతాల్లో నివసించే బంజారా, యానాది, యెరుకుల గిరిజన ఆవాసాలకు కూడా రహదారి సౌకర్యం కల్పిస్తున్నాం. పల్లెపండుగ కార్యక్రమం కింద ఇప్పటికే 167 ఆవాసాలకు 111 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించాం. పల్లెపండుగ 3.0 ద్వారా మరో 84 ఆవాసాలకు 63.4 కిలోమీటర్ల రహదారుల నిర్మాణ పనులు చేపట్టాం. అలాగే, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో సీఎస్ఆర్ నిధులతో 25 అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నాం. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పోలవరం, ఏలూరు, నంద్యాల జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ కింద రూ.406 కోట్లతో 3,776 సింగిల్ విలేజ్ స్కీమ్ పనులు కొనసాగుతున్నాయి. మొత్తంగా పల్లెపండుగ కార్యక్రమం ద్వారా సుమారు రూ.7,481 కోట్లతో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

రహదారులు, మొబైల్ కనెక్టివిటీకి అనుమతులు

గిరిజన ప్రాంతాల్లో రహదారులు, మొబైల్ కనెక్టివిటీ, పర్యాటక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, గిరిజన కుటుంబాల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా అటవీ శాఖ నుంచి 555 రహదారి పనులు, 136 సెల్ టవర్ల ఏర్పాటు, 48 ప్రాంతాల్లో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ నిర్మాణానికి ఇప్పటికే అనుమతులు మంజూరు చేశాం. మిగిలిన అటవీ అనుమతులు కూడా త్వరితగతిన లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. అరకులోని దుంబ్రిగుడ, కురిడి గ్రామాలను సందర్శించినప్పుడు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న వారితో పాటు, తీవ్రమైన రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్న గిరిజన గర్భిణుల ఇబ్బందులను గుర్తించాం. అత్యవసర సమయాల్లో వారికి సకాలంలో రక్తం అందించాలనే లక్ష్యంతో అరకు ఏరియా ఆసుపత్రిలో సుమారు రూ.కోటి సీఎస్ఆర్ నిధులతో ప్రత్యేక బ్లడ్ బ్యాంకును నిర్మిస్తున్నాం. వ్యవసాయ ఉత్పాదకతను పెంచి, రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రధానమంత్రి కృషి సించాయి యోజన 2.0 వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కంపోనెంట్ కింద రూ.68 కోట్లతో చేపట్టిన కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభిస్తున్నాం. రాష్ట్రంలోని 59 వాటర్‌షెడ్ ప్రాజెక్టుల పరిధిలో 34 వేల మందికి పైగా అర్హులైన రైతులకు 38 రకాల, 3 లక్షలకు పైగా వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయనున్నాం. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నాం.

స్థానిక సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

వేములకొండ, రాకోట, సువర్లవాడ, దారగూడెం, దబ్బబయలస, తిరుగతిరళ్ళు, కాకవాడ, చకలవీధి, వెట్టిచెలకలు, సోకులగూడెం గ్రామాల ప్రజలతో నిర్వహించిన మాటామంతీ కార్యక్రమంలో స్థానికులు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన సమస్యలు, అవసరాలను నా దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నింటినీ మంజూరు చేస్తూ, సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టి, పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశిస్తున్నాను. గిరిజనుల హక్కులను గౌరవిస్తూ, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, అడవులను కాపాడే వారి జీవితాల్లో వెలుగులు నింపి, అభివృద్ధి ఫలాలను ప్రతి గిరిజన ఆవాసానికి చేర్చడమే కూటమి ప్రభుత్వ సంకల్పం. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారువీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశిస్తున్నాను. గిరిజనుల హక్కులను గౌరవిస్తూ, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, అడవులను కాపాడే వారి జీవితాల్లో వెలుగులు నింపి, అభివృద్ధి ఫలాలను ప్రతి గిరిజన ఆవాసానికి చేర్చడమే కూటమి ప్రభుత్వ సంకల్పం. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నార

విజయవాడ ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు. అక్టోబర్ 13 నుంచి 31 వరకు పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న 'జాతీయ సరస్ మేళా-2026' దేశానికే ఆదర్శంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ మేళాకు, దుర్గమ్మ దర్శనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్న నేపథ్యంలో ఆమె పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన కోసం 576 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని, అందులో 208 స్టాళ్లు ఏపీకి చెందినవని అధికారులు వివరించారు. మన రాష్ట్ర మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను 'స్వయం ఏపీ' బ్రాండ్ కింద జాతీయ స్థాయిలో ప్రదర్శించి, విక్రయించేందుకు ఈ మేళా గొప్ప వేదిక కావాలని సీఎం అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0'ను కూడా ఘనంగా నిర్వహించాలని చంద్రబాబు చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా, ప్రజల భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ఈ వరుస కార్యక్రమాల వల్ల భక్తులు, పర్యాటకుల రాకతో ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని, దానికి అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏపీలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

విశేష అలంకరాల్లో దర్శనం ఇవ్వనున్నారు. దసరా నవరాత్రులు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఆలయాలను సుందరంగా ముస్తాబు చేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రోత్సవాలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు దుర్గమ్మ బాలాత్రిపురసుందరీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలిరోజు తెల్లవారుజామున అమ్మవారికి స్నపనాభిషేకం, అలంకార పూజలు నిర్వహించారు. భక్తులను ఉదయం 8 గంటల నుంచి దర్శనాలకు అనుమతించారు. రాత్రి 11 గంటల వరకూ దర్శనాలు కొనసాగుతాయి.

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పశ్చిమగోదావరి జిల్లాలో వేర్వేరు చోట్ల వైభవంగా మొదలయ్యాయి. తణుకు మండలం మండపాకలో ఎల్లారమ్మ ఆలయంలో కలశ స్థాపనతో ప్రారంభమైన ఉత్సవాలు పది రోజులపాటు జరగనున్నాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. శరన్నవరాత్రుల మొదటి రోజు అమ్మవారు ముగ్ధ మనోహరమైన రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తణుకులోని కనకదుర్గ అమ్మవారి రజిత కవచాలంకృత అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి.

శ్రీశైలంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

శరన్నవరాత్రులలో భాగంగా తూర్పుగోదావరిజిల్లా ఉండ్రాజవరం మండలం పాలంగిలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా ఉత్సవాల ప్రారంభం రోజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమపూజలు నిర్వహిస్తున్నారు. అష్టాదశ శక్తిపీఠమైన శ్రీశైలం మహా క్షేత్రం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారు భక్తులకు శ్రీ భ్రమరాంబ దేవి శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనూ శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయాలు ముస్తాబు అయ్యాయి. పి. గన్నవరం నియోజకవర్గంలోని అంబాజీపేట. అయినవిల్లి, పి,గన్నవరం మామిడి కుదురు మండలాల్లో అమ్మవారి ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలోని కోటదుర్గమ్మ దేవస్థానంలో నేడు అమ్మవారు నిజరూప దర్శనంలో దర్శనం ఇచ్చారు. దసరా నేపథ్యంలో పట్టణంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

1108 కలశాలతో నగరోత్సవం

బాపట్ల జిల్లా చీరాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చీరాల సంతబజార్ లో కొలువై ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. 1108 కలశాలతో నగరోత్సవం నిర్వహించారు. పసుపు, కుంకుమలతో మహిళలు శాస్త్రోక్తంగా జలాభిషేకం చేశారు. అనంతరం కనకధారా పారాయణం చేశారు. అమ్మవారికి చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత శరన్నవరాత్రులు పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో కలశాలతో భవాని భక్తులు భారీ ఊరేగింపు నిర్వహించారు. డప్పులు మేళాలతో నృత్యాలు చేస్తూ కలశాల వీధుల్లో ఊరేగించారు. అనంతరం స్థానిక దుర్గాలమ్మ చెట్టు అమ్మవారి ఆలయ వద్ద మహిళా భక్తులు ఆలయ ప్రదర్శన చేశారు. మార్కాపురం జిల్లా గిద్దలూరులో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. ప్రధాన రహదారిపై విద్యుత్ కాంతులతో వెదజల్లుతున్న అమ్మవారి చిత్రపటం ఏర్పాటు చేశారు. నేటి నుంచి పది రోజులపాటు అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

ఆర్థిక నేరాల కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ కాలయాపన

-మొదటిపేజీ తరువాయి

వేస్తున్నారని ధ్వజమెత్తారు. తన పత్రికలో తప్పుడు కథనాలు, కార్టూన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గుడ్డ కాల్చి ఎదుటివారి మీద వేయడం జగన్‌కు అలవాటుగా మారిందని, దర్యాప్తు సంస్థల విచారణకు రాజకీయ రంగు పులుముతున్నారని ఆరోపించారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ సుమారు రూ.48 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై 2011లో కాంగ్రెస్ హయాంలోనే సీబీఐ కేసులు నమోదు చేసిందని మంత్రి గుర్తుచేశారు. "షెల్ కంపెనీలను సృష్టించి, కంపెనీల వాటాల విలువను కృత్రిమంగా పెంచి, మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. ఈ కేసుల నుంచి తప్పించుకునేందుకే ఇప్పుడు జగన్ నానా తంటాలు పడుతున్నారు" అని రవీంద్ర వివరించారు.



వివేకా హత్య నుంచి ఈడీ విచారణ వరకు.. అన్నీ నాటకాలే

తన బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. "అప్పట్లో చంద్రబాబుపై నిందలు వేస్తూ 'నారాసుర రక్త చరిత్ర' అంటూ సాక్షి పత్రికలో కథనాలు రాయించారు. కానీ, ఆయన చెల్లెలు సునీత న్యాయపోరాటంతో నిజాలు వెలుగులోకి వచ్చి, విచారణ తాడేపల్లి ప్యాలెస్ వైపు దారితీయలేదా?" అని జగన్‌ను ప్రశ్నించారు. ప్రస్తుతం ఈడీ విచారణ వేగవంతం అవుతుండటంతో, దానిని అడ్డుకునేందుకు జగన్ 4,000కు పైగా డిశ్చార్జ్ పిటిషన్లు వేసి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

అసత్యాల 'సాక్షి'.. దర్యాప్తు సంస్థలపై దుష్ప్రచారం

అవినీతి సొమ్ముతో ఏర్పాటైన సాక్షి పత్రిక, పేరుకు మాత్రమే సాక్షి అని, అది అసత్యాలకు నిలువుటద్దంగా మారిందని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఈడీ అనేది కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని స్వతంత్ర దర్యాప్తు సంస్థ అని, రాష్ట్ర ప్రభుత్వానికి దానితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. "విచారణ వేగవంతం అవుతుంటే, దానిపై రాజకీయ కక్ష సాధింపు అని ముద్ర వేస్తూ సాక్షిలో కార్టూన్లు, కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది దర్యాప్తు సంస్థల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడమే" అని అన్నారు.

ఆర్థిక నేరాలు సమాజానికి క్యాన్సర్ వంటివి

ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, సమాజానికి క్యాన్సర్ వంటివని సుప్రీంకోర్టే చెప్పిందని మంత్రి గుర్తుచేశారు. "డబ్బుంటే కేసులను ఏళ్ల తరబడి సాగదీయవచ్చా? కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా విచారణను ఆలస్యం చేయవచ్చా? ఇది న్యాయవ్యవస్థను అపహాస్యం చేయడమే" అని రవీంద్ర మండిపడ్డారు. తన స్వార్థం కోసం కన్నతండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును సైతం కేసుల్లో ఏ5గా చేర్చే పరిస్థితికి జగనే కారణమయ్యారని, ఇది సిగ్గుచేటని విమర్శించారు. 16 నెలలు జైలులో ఉన్నా జగన్‌లో మార్పు రాలేదని, ఇప్పటికీ 'రప్పా రప్పా' అంటూ యువతను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. తప్పు చేసినవారు చట్టం నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని, విచారణలో కొంత ఆలస్యం జరిగినా శిక్ష అనుభవించడం ఖాయమని హెచ్చరించారు. కేసుల విచారణను వేగవంతం చేసి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని దర్యాప్తు సంస్థలను, న్యాయస్థానాలను కోరారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా చట్టం నుంచి జగన్ తప్పించుకోలేరని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. వేగవంతం చేసి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని దర్యాప్తు సంస్థలను, న్యాయస్థానాలను కోరారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా చట్టం నుంచి జగన్ తప్పించుకోలేరని కొల్లు రవీంద్ర

ఉత్తరాంధ్రలో వైసీపీ గ్రాఫ్ ఏమౌతోంది

విశాఖపట్టణం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత బలమైన కోటగా నిలిచిన ఉత్తరాంధ్ర లో ప్రస్తుతం ఆ పార్టీ పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. 2024 ఎన్నికల ఓటమి తర్వాత కుదురుకుంటుందని భావించినప్పటికీ, కీలక నేతల వరుస రాజీనామాలు,



సస్పెన్షన్లతో పార్టీ గ్రాఫ్ పడిపోయింది. విజయనగరం జిల్లాలో పార్టీకి వెన్నెముకగా ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వైఎస్సార్సీపీకి రాజీనామా చేయడంతో బొత్స సత్యనారాయణ ప్రాబల్యంపైనే పెద్ద ప్రశ్నార్థకం పడింది. దానికి తోడు బద్దుకొండ అప్పలనాయుడు సస్పెన్షన్, సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే దువ్వాడ శ్రీను పార్టీకి దూరం కావడంలాంటి కారణాలతో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పార్టీ కొంత చేటు తెచ్చింది. ఇక .విశాఖపట్నం రాజకీయాలను పరిశీలిస్తే, ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ సహా పలువురు కీలక నేతలు వైఎస్సార్సీపీకి వీడ్కోలు పలికారు. మిగిలిన కొద్దిమంది సీనియర్ నాయకులు సైతం వైఎస్సార్సీపీ కార్యకలాపాలకు దూరంగా ఉండిపోయారు. పార్టీ వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటమే కాకుండా, నూతనంగా పార్టీలో చేరేందుకు ఏ ఒక్క ద్వితీయ శ్రేణి నాయకుడు కూడా ఉత్సాహం చూపడంలేదు. అధిష్టానం ఎంత ఒత్తిడి తెచ్చినా క్షేత్రస్థాయిలో కేడర్ను సమాయత్తం చేసే నాయకులు కరువయ్యారు. శ్రీకాకుళం నుంచి విజయనగరం వరకు పార్టీని నడిపించాల్సిన సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ప్రభావం కూడా ఇప్పుడు నామమాత్రంగానే మారిపోయింది. తన స్వంత మేనల్లుడైన మజ్జి శ్రీనివాసరావును కూడా పార్టీలో నిలుపుకోలేకపోయారనే విమర్శలు వైఎస్సార్సీపీ వర్గాల నుంచే వస్తున్నాయి. రీజినల్ కోఆర్డినేటర్లు, ఇన్ఛార్జులు వచ్చి సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, అవి కేవలం ప్రెస్ మీట్లకే పరిమితమవుతున్నాయి.

ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం తర్వాత ప్రజల్లో ఉన్న ఆ వ్యతిరేకతను అధిగమించేందుకు వైఎస్సార్సీపీ రీ-బిల్డింగ్ ప్లాన్స్ ఏవీ ఉత్తరాంధ్రలో పనిచేయడం లేదు. ఓటమి నిరాశ నుంచి బయటపడకముందే వరుస వికెట్లు పడిపోతుండటంతో పార్టీ క్యాడర్ అయోమయంలో వుంది. సరైన నాయకత్వం, స్పష్టమైన వ్యూహం, క్షేత్రస్థాయి పోరాటాలు లేకపోతే.. ఒకప్పుడు తన సొంత కోటగా భావించిన ఉత్తరాంధ్రలోనే వైఎస్సార్సీపీ ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉంది. వ్యతిరేకతను అధిగమించేందుకు వైఎస్సార్సీపీ రీ-బిల్డింగ్ ప్లాన్స్ ఏవీ ఉత్తరాంధ్రలో పనిచేయడం లేదు. ఓటమి నిరాశ నుంచి బయటపడకముందే వరుస వికెట్లు పడిపోతుండటంతో పార్టీ క్యాడర్ అయోమయంలో వుంది. సరైన నాయకత్వం, స్పష్టమైన వ్యూహం, క్షేత్రస్థాయి పోరాటాలు లేకపోతే.. ఒకప్పుడు

అనకాపల్లి నూకాంబిక అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం : అనకాపల్లి గవరపాలెంలో కొలువుదీరిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమ య్యాయి. మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ఈ ఉత్సవాలను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆలయ మండపంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీ గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షా సంకల్పం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కుంకుమ పూజలు ప్రారంభించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కమల్ అమృత్ వాణి-283



సంపదో నైవ శాశ్వత్యం విపదో నైవ శాశ్వతాఃకాలచక్రప్రవృత్తౌ హి ధైర్యమేవ సహాయవాన్॥ తాత్పర్యం. జీవితంలో సంపదలు శాశ్వతంగా ఉండవు,కష్టాలు కూడా ఎల్లకాలం నిలిచిపోవు. కాలచక్రం తిరుగుతున్నప్పుడు పరిస్థితులు మారుతుంటాయి, సుఖదుఃఖాలు జీవితంలో తిథులవలెవచ్చిపోతుంటాయి.సంపద లభించినప్పుడు పొంగిపోకుండా విపత్తులు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ఉండాలి.మార్పులను సమతతో స్వీకరించి ముందుకు సాగాలి. చీకటి ఎంత గాఢమైనా ఉదయం తప్పక వస్తుంది;అలాగే ప్రతి కష్టంలో ధైర్యంగా ఉంటే జీవితంలో కొత్త వెలుగులు తప్పక కనిపిస్తాయి.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

వేంపల్లెలో ఘనంగా ప్రారంభమైన వాసవి శరన్నవరాత్రి ఉత్సవాలు





-108 కలశాలతో పవిత్ర జలాల ఊరేగింపు.. విశేష అలంకరణల్లో దర్శనమిచ్చిన వాసవి మాత

వేంపల్లె అక్టోబర్ 11 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలో 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, పాలకవర్గం, ఉత్సవ కమిటీ సభ్యులు ఈ వివరాలను వెల్లడించారు. ఉత్సవాల తొలిరోజు మహిళలు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి 108 కలశాలతో పవిత్ర జలాలను మంగళవాయిద్యాల నడుమ అమ్మవారిశాలకు తీసుకువచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వాసవి మాతకు అభిషేకం, పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు.సాయంత్రం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవిగా, రాత్రి శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మూలవిరాట్ అమ్మవారిని బంగారు చీరతో అలంకరించి, భక్తులకు క్యూ లైన్ల ద్వారా దర్శన సౌకర్యం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పది రోజుల పాటు అర్చకులు శాకల్య నరసయ్య నేతృత్వంలో జపహోమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద భారీ స్వాగత ముఖద్వారాలు, పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు పట్టణంలోని ప్రధాన రహదారుల్లో నవదుర్గాదేవి కటౌట్లు ఏర్పాటు చేసి పండుగ శోభను తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నందిపల్లి నందీశ్వరాలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు

-అమ్మవారికి చీర సమర్పణకు భక్తులకు ప్రత్యేక అవకాశం

వేంపల్లె, అక్టోబర్ 11 (కదిలించే వార్త):



వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వరాలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.ఈ పవిత్ర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి చీరలు సమర్పించాలనుకునే భక్తులకు దేవస్థానం ప్రత్యేక అవకాశం కల్పిస్తోంది. చీర సమర్పించదలచిన భక్తులు తమకు అనుకూలమైన రోజును ముందుగా దేవస్థానంలో రిజర్వేషన్ చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు సూచించారు. అమ్మవారికి సమర్పించిన చీరను మరునటి రోజు భక్తులకు ప్రసాదంగా అందజేయనున్నట్లు తెలిపారు.అలాగే అమ్మవారి అలంకరణకు అవసరమైన పూలు, పూజా సామగ్రిని సమర్పించడం ద్వారా అమ్మవారి సేవలో పాల్గొనే అవకాశం కూడా కల్పిస్తున్నారు. భక్తులు ఈ పవిత్ర సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని శ్రీ నందీశ్వరాలయ నిర్వాహకులు కోరారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో శ్రీరామ్‌నగర్‌లో పోలీసుల అవగాహన కార్యక్రమం

-ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

-చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ నరసింహులు

వేంపల్లె,శ్రీ అక్టోబరు 11 (కదిలించే వార్త):





స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేంపల్లె పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌లో పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు వేంపల్లె సీఐ టీ. నరసింహులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైన సందర్భాల్లో నిబంధనల ప్రకారం రౌడీషీట్లు తెరవడం వంటి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.అలాగే మహిళల భద్రతకు సంబంధించిన శక్తి యాప్ వినియోగం, రహదారి భద్రతా నియమాలు, మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు చట్టాలను గౌరవిస్తూ, ఎన్నికల సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని సీఐ నరసింహులు కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వాహన తనిఖీలు

-అక్రమ మద్యం, నగదు రవాణాపై పోలీసుల నిఘా

-ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు: సీఐ టీ. నరసింహులు





వేంపల్లె అక్టోబరు 11 (కదిలించే వార్త):

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, నగదు రవాణాను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ కడప, డీఎస్పీ పులివెందుల ఆదేశాల మేరకు వేంపల్లె సీఐ టీ. నరసింహులు ఆధ్వర్యంలో కడప--పులివెందుల జాతీయ రహదారిపై హనుమాన్ జంక్షన్ వద్ద తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం, నగదు తరలింపును అరికట్టడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచినట్లు సీఐ తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోందని సీఐ టీ. నరసింహులు పేర్కొన్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో నేడు 'దేవ ప్రశ్న' పూజా మహోత్సవం

-ఆలయ పునర్శక్తి,క్షేత్ర దోష నివారణే లక్ష్యం

-కేరళ సిద్ధాంతి డి.ఎన్.మహేంద్ర కుమార్ నేతృత్వంలో క్రతువు నిర్వహణ

-భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానం

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 11:

అత్యంత పురాతన శ్రీ రంగనాథ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఆలయ పునర్శక్తి కోసం సోమవారం (అక్టోబర్ 12, 2026) 'దేవ ప్రశ్న' పూజా మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.కేరళ రాష్ట్రానికి చెందిన ప్రముఖ సిద్ధాంతి,దైవజ్ఞులు డి.ఎన్.మహేంద్ర కుమార్ నేతృత్వంలోని సిద్ధాంతుల బృందం ఆధ్వర్యంలో ఈ క్రతువు జరగనుంది. ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగనుంది.ఆలయాల్లో 'దేవ ప్రశ్న' అనేది ఆగమ శాస్త్రం మరియు జ్యోతిష్య సంప్రదాయాల మేళవింపుతో నిర్వహించే ఒక విశిష్ట దైవిక క్రతువు.ఆలయంలోని మూలవిరాట్ లేదా ఉత్సవ మూర్తులకు సంబంధించిన దోషాలు,ఆగమ పూజా నియమాల్లో తలెత్తిన లోపాలు,ఆలయ శుద్ధి, అలాగే గ్రామ ప్రజల కష్టనష్టాల వెనుక గల కారణాలను దైవిక సంకేతాల ద్వారా గుర్తించేందుకు ఈ పూజను నిర్వహిస్తారు.కేరళ, తమిళనాడు,కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లోని ప్రముఖ వైష్ణవ,శైవ,శాక్తేయ క్షేత్రాలలో ఈ విధానం విశేష ప్రాచుర్యం పొందింది.

-శాస్త్రోక్తంగా సాగే ప్రధాన ఘట్టాలు

సంకల్పం – దైవానుజ్ఞ ప్రధాన అర్చకులు,ధర్మకర్తలు గణపతి పూజ, పుణ్యాహవాచనం నిర్వహించి రంగనాథ స్వామి అనుమతితో క్రతువును ప్రారంభిస్తారు. ?ప్రశ్న మండల నిర్మాణం ్వారశ రాశులు,నవగ్రహ స్థానాలను ప్రతిబింబించేలా బియ్యపు పిండి,వసుపు, కుంకుమలతో మండల రచన చేసి దేవతలను ఆవాహన చేస్తారు.నిమిత్త జ్ఞానం (శకునాలు) ప్రశ్న సమయంలో కనిపించే దీవ కాంతి,ప్రశ్నకర్త సమర్పించే పూలు,వండ్లు, చుట్టూ వినిపించే గంటల నాదం వంటి సంకేతాల ఆధారంగా నిమిత్తాలను లెక్కిస్తారు. తాంబూల ం కవడి గణన స్వామివారికి సమర్పించిన తమలపాకులు,వక్కల స్థితిని పరిశీలించడంతో పాటు సముద్రపు గవ్వల (కవడి సీమ) సహాయంతో ఆరుడ లగ్నాన్ని నిర్ణయిస్తారు. రాశి చక్ర విశ్లేషణ ఆరుడ లగ్నాన్ని ఆలయ ప్రతిష్ఠ సమయం,ప్రస్తుత గోచార గ్రహ స్థితులతో సరిపోల్చి దేవతా లోపాలు, స్థల వాస్తు దోషాలు,నిత్య కైంకర్యాల్లో లోపాలను అంచనా వేస్తారు.ప్రశ్న పూర్తయిన అనంతరం ఆలయ శుద్ధికి మహా సంప్రోక్షణ, కుంభాభిషేకం వంటి అవసరమైన పరిహార క్రతువులను సిద్ధాంతులు సూచిస్తారు.దైవ సంకల్పాన్ని తెలుసుకునేందుకు దోహదపడే ఈ పవిత్ర కార్యక్రమంలో పట్టణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని శ్రీ రంగనాథ స్వామి భక్త సమాజం సభ్యులు కోరారు.



బాల త్రిపుర సుందరిగా అంకాలమ్మ తల్లి దర్శనం

-అంకాలమ్మగూడూరులో వైభవంగా దసరా ఉత్సవాలు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 11:

సింహాద్రిపురం మండలం అంకాలమ్మగూడూరు గ్రామ దేవత అంకాలమ్మ తల్లి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు భక్తులకు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి విశేష అలంకారంలో దర్శనమిచ్చారు.?ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు,విశేష అర్చనలు నిర్వహించారు.స్థానిక గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు వంపిణీ చేశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

తిరుపతి రూరల్ మండలం పేరూరు జనార్ధన్ కాలనీలో శుభస్వీకరణ కార్యక్రమానికి హాజరైన తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి రూరల్ కదిలించే వార్త 11 అక్టోబర్



తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయతీ పరిధిలోని జనార్ధన్ కాలనీలో నిర్వహించిన దివంగత కాయం మైరామయ్య గారి శుభస్వీకరణ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ దివాకర్ రెడ్డి కాయం మైరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, గ్రామస్థులు మరియు కాయం మైరామయ్య గారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అడవి తల్లి బాట 2.0' గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సరికొత్త విప్లవం

-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు హర్షం

-చిత్తూరు పార్లమెంటు పరిధిలోని వెనుకబడిన ప్రాంతాల ప్రగతికి అడవి తల్లి బాట పథకాన్ని వినియోగిస్తామన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు

చిత్తూరు కదిలించే వార్త 11 అక్టోబర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రంపచోడవరం వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అడవి తల్లి బాట 2.0' కార్యక్రమం పట్ల చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా వెనుకబడిన అటవీ మరియు గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. అదే సమయంలో చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని వెనుకబడిన ప్రాంతాల ప్రగతికి కూడా అడవి తల్లి బాటపథకాన్ని వినియోగించుకుంటామని ఆయన ఆదివారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు మాట్లాడుతూ అడవి తల్లి బాట 2.0' ముఖ్య ఉద్దేశాలను మరియు ప్రజలకు కలిగే లాభాలను వివరించారు: అడవి తల్లి బాట 2.0' ముఖ్య ఉద్దేశం ్వాణా సౌకర్యాల మెరుగుదలపైదాన ప్రాంతాలకు దూరంగా, కనీస రహదారి సదుపాయం లేని అటవీ, కొండ ప్రాంతాల గిరిజన గ్రామాలకు పక్కా రోడ్డు కనెక్టివిటీని కల్పించడం. ఈ విడతలో భాగంగా దాదావు 1,946 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కళలు, జీవనశైలికి గుర్తింపు గిరిజన బిడ్డల సంస్కృతి, జీవనశైలి, వారు తయారు చేసే సహజసిద్ధమైన హస్తకళల ఉత్పత్తులకు సరైన విపణి మార్కెట్కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం. రాష్ట్ర ప్రజలకు, గిరిజన బిడ్డలకు కలిగే లాభాలు మెరుగైన వైద్యం, విద్య రోడ్డు కనెక్టివిటీ పెరగడం ద్వారా అత్యవసర సమయాల్లో గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందుతాయి. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల ప్రయాణం సులువవుతుంది. ఆర్థిక సాధికారత అటవీ సంపదతో గిరిజనులు తయారు చేసే వస్తువులను నేరుగా పట్టణ మార్కెట్లకు తరలించి మంచి ఆదాయాన్ని పొందే అవకాశం లభిస్తుంది. ఉపాధి అవకాశాలు రోడ్ల నిర్మాణ పనులు, స్థానిక గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ ద్వారా స్థానికంగానే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు స్పందన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గిరిజన అభ్యున్నతికి, గ్రామీణ వికాసానికి పెద్దపీట వేస్తోంది. గతంలో దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన ఎన్నో ఏజెన్సీ గ్రామాలకు ఈ 'అడవి తల్లి బాట 2.0' ద్వారా కొత్త మోక్షం కలగబోతోంది. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు చిత్తూరు పార్లమెంటు ప్రజల తరఫున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన చిత్తూరు పరిధిలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కూడా ఇటువంటి మౌలిక వసతుల కార్యక్రమాలను మరింతగా ఉపయోగించుకుంటాం" అని ఎంపీ స్పష్టం చేశారు.



మేకమరవత్తూరు ఆదిపరాశక్తి జిల్లా సాంస్కృతిక సేవా కార్యకమాల్లో ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ డా।। డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి రూరల్ కదిలించే వార్త 11 అక్టోబర్

తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం రామానుజ పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మేకమరవత్తూరు ఆదిపరాశక్తి జిల్లా సాంస్కృతిక సేవా కార్యక్రమాల్లో తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా।। డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా।। డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక సంప్రదాయాలు సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు,భక్తులకు అవసరమైన సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా నని,ఎలాంటి అవసరం వచ్చినా అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు మేకమరవత్తూరు ఆదిపరాశక్తి జిల్లా సాంస్కృతిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వలువురు భక్తుల జీవనోపాధికి తోడ్పడే సహాయక సహకారాలు డా।। డాలర్స్ దివాకర్ రెడ్డి చేతులపై అందించారు. ఆధ్యాత్మిక సేవతో పాటు అవసరమైన వారికి సహాయం అందించడం సమాజ సేవలో భాగమని తెలిపారు. మేకమరవత్తూరు ఆదిపరాశక్తి జిల్లా సాంస్కృతిక సేవా సంఘం తరపున డా।। డాలర్స్ దివాకర్ రెడ్డి



గారిని శాలువాతో సత్కరించి, ఆదిపరాశక్తి అమ్మవారి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు, భక్తులు, గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఫోటో & వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా కాటం మహేష్ ఏకగ్రీవ ఎన్నిక

వేంపల్లి కదిలించే వార్త అక్టోబర్ 11

వేంపల్లి: మండల ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మహేష్ స్టూడియోకు చెందిన కాటం మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వేంపల్లిలోని వైఎస్సార్ పార్కులో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వేంపల్లి మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఆదివారం స్థానిక వైఎస్సార్ పార్కులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఫోటో స్టూడియో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా కాటం మహేష్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా సాయిరాం స్టూడియోకు చెందిన దివాకర్ రెడ్డి, దేరంగుల బాబు ఎన్నికయ్యారు. సెక్రటరీలుగా సూరి, శంకర్ రెడ్డి, గంగూలీ ,మార్క్ తదితరులు కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కాటం మహేష్ మాట్లాడుతూ యూనియన్‌లోని ప్రతి ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్‌కు కష్టసమయాల్లో అండగా నిలిచి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఫోటోగ్రాఫర్లు,



వీడియో గ్రాఫర్లు విధులు ముగించుకుని రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి సందర్భాల్లో ఆర్థిక భరోసా కల్పించేందుకు యూనియన్ తరపున ఇన్సూరెన్స్ పాలసీలు అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే, విధి నిర్వహణలో పోలీసులకు తమ గుర్తింపును తెలియజేసేందుకు ప్రతి సభ్యుడికి ఐడీ కార్డులు మంజూరు చేయించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. త్వరలోనే నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో వేంపల్లి మండలానికి చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

బీసీల సాధికారతకు బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీ

-టీడీపీ, వైసీపీది బీసీలపై కపట ప్రేమ.. డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శ

వేంపల్లె అక్టోబరు 11 (కదిలించే వార్త):

బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతకు కాంగ్రెస్ పార్టీ బాటలు వేసిందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఓట్ల కోసం టీడీపీ, వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు, ప్రదర్శిస్తున్న ప్రేమ చూస్తుంటే నవ్వొస్తోందని విమర్శించారు. ఆదివారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు.1970లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ కాసు బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఎంఎస్ నంబర్ 1793 జారీ చేసిందని తులసిరెడ్డి గుర్తుచేశారు. అప్పటికి నేటి టీడీపీ, బీజేపీ, వైసీపీ, జనసేన పార్టీలు ఏర్పడలేదని, చంద్రబాబు నాయుడు రాజకీయాల్లోకి రాలేదని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మించలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో లక్షలాది మంది బీసీలు ఉన్నత విద్యను అభ్యసించి, ఉద్యోగాలు పొంది మెరుగైన జీవన ప్రమాణాలను సాధించారని తెలిపారు.1986లో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ ఎన్టీ రామారావు స్థానిక సంస్థల్లో బీసీలకు 26 శాతం రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగా, సమరసింహారెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 34 శాతానికి పెంచుతూ చట్టం చేసిందని వివరించారు. ఈ చర్యలతో మేయర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జడ్పీ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులుగా బీసీలకు ప్రాతినిధ్యం లభించిందన్నారు. 2008లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వంటి పథకాలను ప్రవేశపెట్టిందని తులసిరెడ్డి తెలిపారు. ఈ పథకాల ద్వారా ఎంతోమంది పేద బీసీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం పొందారని పేర్కొన్నారు.అలాగే 1968లో తొలి బీసీ కమిషన్, 1974లో బీసీ కార్పొరేషన్, 1975లో బీసీ డైరెక్టరేట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని చెప్పారు. 2006లో వడ్డెర కార్పొరేషన్, 2009లో వూసల, ఉప్పల, భట్రాజు కార్పొరేషన్ల ఏర్పాటుతో ఆయా వర్గాలకు మేలు జరిగిందన్నారు. బీసీల కోసం హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, దోబీఘాట్లు ఏర్పాటు చేయడంతోపాటు గొర్రెల బీమా పథకాన్ని కూడా కాంగ్రెస్ పాలనలో ప్రారంభించారని వివరించారు. బీసీలు ఆరాధ్య దైవంగా భావించే మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే జీవోలు జారీ అయ్యాయని తులసిరెడ్డి పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్



ప్రభుత్వాలు అమలు చేసిన విధానాలు, చేపట్టిన కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీసీలపై కపట ప్రేమను ప్రదర్శించడం, మొసలి కన్నీరు కార్చడం టీడీపీ, వైసీపీ మానుకోవాలని ఆయన సూచించారు.

కేంద్ర నియంతృత్వ ధోరణి నశించాలి

-మోదీ ప్రభుత్వం గద్దె దిగాలి.. ఆప్ నేతల డిమాండ్


వేంపల్లె అక్టోబరు 11 (కదిలించే వార్త):

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణిని విడనాడాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, జిల్లా కో-కన్వీనర్ దాదా పీర్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఆదివారం వేంపల్లెలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి యువతను నిరాశకు గురిచేశారని, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యులపై ఆర్థిక భారం మోపారని విమర్శించారు. పేపర్ లీకులు, ఎంపీల కొనుగోళ్లు, ప్రభుత్వ రంగ వ్యవస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వంటి అంశాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు ప్రజల హక్కు అని, అలాంటి ఓట్ల చోరీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు కారణమవుతున్నాయని అన్నారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు నిరసనలు చేపడుతున్నారని తెలిపారు.ఈ నిరసనలకు మద్దతుగా నిలిచిన ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ ఇంటి నుంచి నాయకులను తీసుకెళ్లడం, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని వారు విమర్శించారు. మహిళలని కూడా చూడకుండా బలవంతంగా లాక్కెళ్లి, లాఠీలు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని కోరారు.ప్రజల హక్కులను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే నిరసనకారులపై చర్యలకు దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలపై, యువతపై దాడులకు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని



డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణిని విడనాడకపోతే ప్రజల నుంచి మరింత తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని రహమతుల్లా, దాదా పీర్ హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



-హెల్మెట్ ధరించాలి.. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు: సీఐ టీ. నరసింహులు

వేంపల్లె అక్టోబరు 11 (కదిలించే వార్త):

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వేంపల్లె సీఐ టీ. నరసింహులు సూచించారు. ఆదివారం వేంపల్లె పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలాన్లు విధించారు.ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యమివ్వాలని, రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసులకు సహకరించాలని సీఐ టీ. నరసింహులు కోరారు.

పత్రికా ప్రకటన

'అడవి తల్లి బాట 2.0' గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సరికొత్త విప్లవం

-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు హర్షం

-చిత్తూరు పార్లమెంటు పరిధిలోని వెనుకబడిన ప్రాంతాల ప్రగతికి అడవి తల్లి బాట పథకాన్ని వినియోగిస్తామన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు



చిత్తూరు -11-10-26

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రంపచోడవరం వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అడవి తల్లి బాట 2.0' కార్యక్రమం పట్ల చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా వెనుకబడిన అటవీ మరియు గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. అదే సమయంలో చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని వెనుకబడిన ప్రాంతాల ప్రగతికి కూడా "అడవి తల్లి బాట" పథకాన్ని వినియోగించుకుంటామని ఆయన ఆదివారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు మాట్లాడుతూ 'అడవి తల్లి బాట 2.0' ముఖ్య ఉద్దేశాలను మరియు ప్రజలకు కలిగే లాభాలను వివరించారు:

-'అడవి తల్లి బాట 2.0' ముఖ్య ఉద్దేశం:

రవాణా సౌకర్యాల మెరుగుదల: మైదాన ప్రాంతాలకు దూరంగా, కనీస రహదారి సదుపాయం లేని అటవీ, కొండ ప్రాంతాల గిరిజన గ్రామాలకు పక్కా రోడ్డు కనెక్టివిటీని కల్పించడం. ఈ విడతలో భాగంగా దాదాపు 1,946 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

- కళలు, జీవనశైలికి గుర్తింపు:

గిరిజన బిడ్డల సంస్కృతి, జీవనశైలి, వారు తయారు చేసే సహజసిద్ధమైన హస్తకళల ఉత్పత్తులకు సరైన విపణి (మార్కెట్) కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం. రాష్ట్ర ప్రజలకు, గిరిజన బిడ్డలకు కలిగే లాభాలు:

1. మెరుగైన వైద్యం, విద్య:

రోడ్డు కనెక్టివిటీ పెరగడం ద్వారా అత్యవసర సమయాల్లో గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందుతాయి. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల ప్రయాణం సులువవుతుంది.

2. ఆర్థిక సాధికారత:

అటవీ సంపదతో గిరిజనులు తయారు చేసే వస్తువులను నేరుగా పట్టణ మార్కెట్లకు తరలించి మంచి ఆదాయాన్ని పొందే అవకాశం లభిస్తుంది.

3. ఉపాధి అవకాశాలు:

రోడ్ల నిర్మాణ పనులు, స్థానిక గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ ద్వారా స్థానికంగానే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు

-ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు స్పందన:

"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గిరిజన అభ్యున్నతికి, గ్రామీణ వికాసానికి పెద్దపీట వేస్తోంది. గతంలో దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన ఎన్నో ఏజెన్సీ గ్రామాలకు ఈ 'అడవి తల్లి బాట 2.0' ద్వారా కొత్త మోక్షం కలగబోతోంది. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు చిత్తూరు పార్లమెంటు ప్రజల తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన చిత్తూరు పరిధిలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కూడా ఇటువంటి మౌలిక వసతుల కార్యక్రమాలను మరింతగా ఉపయోగించుకుంటాం" అని ఎంపీ స్పష్టం చేశారు.

వాసవి క్లబ్ జిల్లా అధ్యక్షునిగా పబ్బతి దక్షిణామూర్తి

-అభినందనలు తెలిపిన పులివెందుల ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 11



కడప జిల్లా 2026 గవర్నర్ పదవికి పబ్బతి దక్షిణామూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా దక్షిణామూర్తిని పులివెందుల ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంస్థలు అభినందనలు తెలియజేశాయి. ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరెన్నిక గల వాసవి క్లబ్ వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తూ తనదైన గుర్తింపు పొందిన సంస్థగా కొనియాడ పడుతున్న నేపథ్యంలో పులివెందుల వాసి దక్షిణామూర్తి జిల్లా గవర్నర్ పదవికి ఎంపిక కావడం వట్ల వలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దక్షిణామూర్తి మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారం సేవా కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని, విద్య వైద్యం సామాజిక సేవకు ప్రాధాన్యమిస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడతామని తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, అనుబంధ సంఘాల సభ్యులు, వాసవి సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంకురార్పణలతో వాసవి అమ్మవారి దసరా మహోత్సవాలు

-ప్రారంభ సందర్భంగా విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 11



పులివెందుల పట్టణంలో ఆదివారం దసరా మహోత్సవాలను పురస్కరించుకుని వాసవి అమ్మవారి శాలలో అంకురార్పణలతో మరియు విశేష పూజలతో మహోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన పండితులు నవీన్ కుమార్ శర్మ మరియు ఓలమయ్య శర్మ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు అనుబంధ సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయాస్తమాను అభిషేకాలు వాస్తు పూజ చండీ హోమం తదితర కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా ప్రారంభ సందర్భంగా సాయంకాలం వాసవి అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ దసరా మహోత్సవాలలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించబడనని కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు.

తిరుపతి తాతాయగుంట గంగమ్మ నవరాత్రి ఉత్సవాలు చైర్మన్ మహేష్ యాదవ్

తిరుపతి కదిలించే వార్త 11 అక్టోబర్



తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానం నందు శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవములలో ఈ దినము అనగా వ ఆదివారము ఉదయం 6.00 గంటలకు గణపతి పూజ, 7.00 గంటలకు అభిషేకము, హోమము మరియు కుంకుమార్చన కార్యక్రమములు వైభవముగా జరిగినవి. ఈ పూజా కార్యక్రమములలో సాప్ చైర్మన్ శ్రీ రవినాయుడు సతీసమేతముగా పాల్గొన్నారు. తదుపరి రాత్రి 7.00 గంటలకు నిర్వహించిన ఊంజలిసేవ నందు అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నాటి కార్యక్రమమునకు 27 మంది ఉభయదాతలు మరియు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారని ఆలయ చైర్మన్ శ్రీ నైనార్ మహేష్ యాదవ్ మరియు కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన డీఎస్పీ టీ.భవానిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ డిప్యూటీ మేయర్ బి.అరిఫుల్ల



కడప, అక్టోబర్ 11 కదిలించే వార్త

కడప నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి టీ.భవానిని కడప మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర ఖురాషీ అధ్యక్షుడు బి.అరిఫుల్ల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయంలో ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కడప నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని బి.అరిఫుల్ల ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ చొరవ చూపుతూ, ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని కోరారు.

శ్రీ దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

-ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

-మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

-తెలుగుదేశం పార్టీ కోశాధికారి



కడప అక్టోబర్ 11 కదిలించే వార్త

శక్తి స్వరూపిణి దుర్గాదేవి దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభోత్సవ సందర్భంగా కడప కోపరేటివ్ కాలనీ శ్రీ రాముల గుడి దేవాలయం దగ్గర ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారిని శ్రీరాముల గుడి ఆలయ ధర్మకర్త కలికిరి సురేష్ ఆచారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ తెలుగుదేశం పార్టీ కోశాధికారి మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దర్శించుకుని అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్రీ దుర్గాదేవి నవరాత్రులు ఉత్సవాలో దుర్గ దేవి అమ్మవారిని ప్రతి ఒక్కరు దర్శించుకొని అమ్మవారిని అనుగ్రహం పొంది అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

విద్యార్థులపై నిర్బంధాన్ని ఖండించిన వామపక్ష పార్టీలు

-సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి



కడప, అక్టోబర్ 11 కదిలించే వార్త

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అక్టోబర్ 10న ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపును నిరసిస్తూ శాంతియుత ఆందోళనకు పిలుపునిచ్చిన విద్యార్థులు, యువజన నాయకులపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధం, అక్రమ అరెస్టులకు పాల్పడటాన్ని వామపక్ష పార్టీలు ఖండించాయి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. కడప ఓంశాంతి నగర్‌లోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఆర్ఎస్పీ రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు అంకన్న, బహుజన జేఏసీ అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడారు. నిరసనలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన విద్యార్థులను అడ్డుకోవడం, నిర్బంధించడం, విజయవాడలోనూ విద్యార్థులపై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామిక హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపుపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సమగ్ర విచారణ జరపాలని వారు కోరారు. నిర్బంధించిన విద్యార్థులు, యువజన నాయకులను వెంటనే విడుదల చేసి, వారిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాజేంద్ర ప్రసాద్, గోపి, హరి పాల్గొన్నారు.


ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా రవిశంకర్ కు ఫార్మా రత్న అవార్డు.



గండేపల్లి,అక్టోబర్ 11 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ గా సేవలందిస్తున్న డా. కె రవిశంకర్ ఫార్మసీ విద్యారంగంలో విశిష్ట సేవలు, అసాధారణ అంకితభావం అత్యుత్తమ కృషిని 'ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' గుర్తించి ఫార్మసీ రత్న అవార్డు కు ఎంపికైనట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సంతోషకర విషయం తెలియజేయడానికి ఎంతో ఆనందంగా ఉంది.విద్యార్థి సమాజం మరియు ఈ వృత్తిపై డా. రవిశంకర్ చూపిన ఆదర్శప్రాయమైన ప్రభావానికి గుర్తింపుగా, ప్రతిష్టాత్మకమైన "ఫార్మా రత్న" పురస్కారానికి ఎంపిక కావడం ఆదిత్య గౌరవంగా భావిస్తోంది అని సతీష్ రెడ్డి అన్నారు.ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున, 2026 అక్టోబర్ 27, మంగళవారం నాడు న్యూఢిల్లీలోని పీసీఐ కార్యాలయంలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీ నగర్, న్యూఢిల్లీ లో జరగనున్న అధికారిక సన్మాన కార్యక్రమం ఈ అవార్డు అందుకోనున్నారని ఈ అర్హమైన గౌరవానికి మరోసారి డా రవిశంకర్ గారికి అనేక అభినందనలు తెలుపుతూ సతీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ చాన్సలర్ డా.ఎన్.శేషెరెడ్డి డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాసరెడ్డి ఆదిత్య ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసారు.

ఉరవకొండ అభివృద్ధి నివేదికను సీఎంకు అందజేసిన మంత్రి పయ్యావుల కేశవ్..



ఉరవకొండ, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

నియోజకవర్గంలో రెండేళ్ల అభివృద్ధి ప్రస్థానాన్ని వివరించిన ఆర్థిక మంత్రి – ఉరవకొండ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే శ్రీ పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి అందజేశారు. – కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఉరవకొండ నియోజకవర్గంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను సమగ్రంగా పొందువరుస్తూ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు మంత్రి వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రగతి నివేదికగా, ప్రోగ్రెస్ కార్డుగా ఈ పుస్తకం ఉపయోగపడుతుందని తెలిపారు. – ఉరవకొండకు తాగునీటి సదుపాయం, హంద్రీ–నీవా కాలువ వెడల్పుతో రైతులకు కలిగిన ప్రయోజనాలు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, నూతన ప్రభుత్వ భవనాల మంజూరు సహా వివిధ రంగాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఇందులో పొందువరిచినట్లు ముఖ్యమంత్రికి వివరించారు. – అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, వాటి పురోగతి, ప్రజలకు చేకూరుతున్న ప్రయోజనాలను కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసానికి, కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి, వికాసానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా ఎమ్మెల్యేలు ఈ తరహా అభివృద్ధి నివేదికలు, ప్రోగ్రెస్ కార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని అభిప్రాయపడ్డారు. – ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వివిధ అభివృద్ధి పనులు, సాగునీటి లిఫ్ట్ ప్రాజెక్టుల మంజూరుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ కృతజ్ఞతలు తెలిపారు.

వేంపల్లి ఫోటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా కాటం మహేష్ ఏకగ్రీవ ఎన్నిక

-సభ్యులకు అండగా ఉంటాం.. ప్రమాద బీమా, ఐడీ కార్డుల కోసం కృషి చేస్తాం



వేంపల్లె అక్టోబరు 11 (కదిలించే వార్త):

వేంపల్లె మండల ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మహేష్ స్టూడియోకు చెందిన కాటం మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ పార్కులో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా కాటం మహేష్, ఉపాధ్యక్షులుగా సాయిరాం స్టూడియోకు చెందిన దివాకర్ రెడ్డి, దేరంగుల బాబు ఎన్నికయ్యారు. సెక్రెటరీలుగా సూరి, శంకర్ రెడ్డి, గంగూలీ, మార్క్ తదితరులు కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారు.నూతన అధ్యక్షుడు కాటం మహేష్ మాట్లాడుతూ అసోసియేషన్‌లోని ప్రతి ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్‌కు కష్టసమయాల్లో అండగా నిలుస్తానని తెలిపారు. సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు విధులు ముగించుకుని రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలపై ఇళ్లకు వెళ్లే సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు యూనియన్ తరపున బీమా పాలసీలు అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.విధి నిర్వహణ సమయంలో పోలీసులకు తమ గుర్తింపును తెలియజేసేందుకు అసోసియేషన్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు) మంజూరు చేయించేలా కృషి చేస్తామని మహేష్ తెలిపారు. త్వరలోనే నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో వేంపల్లి మండలానికి చెందిన వలువురు ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి 5 లక్షల పోస్టుకార్డులతో జన్మదిన శుభాకాంక్షలు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 11 అక్టోబర్





తిరుపతిలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 75వ జన్మదినం, 25 ఏళ్ల ప్రజాసేవా సువరిపాలన ప్రస్థానాన్ని పురస్కరించుకుని బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలోని తారకరామా స్టేడియంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన డప్పు కళాకారులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ శ్రీ మాతంగి పీఠాధిపతి నందగిరి స్వామి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2,000 మంది డప్పు కళాకారులకు ఉచితంగా డప్పులు పంపిణీ చేవట్టడంతో పాటు, ఐదు లక్షల పోస్టుకార్డుల ద్వారా ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజుల పాటు 24 గంటల నిరంతరాయంగా 2000 మంది డప్పు కళాకారులతో డప్పు కళాకారుల ప్రదర్శనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళలను ప్రోత్సహించడం, డప్పు కళాకారులను గౌరవించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శివేష్ కుమార్ రామ్, నేషనల్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వనతల సురేష్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఉదయ్, బనవరాజు, రాష్ట్ర కార్యదర్శులు విష్ణు, హర్ష, రాష్ట్ర అధికార ప్రతినిధి గవ్వల అశోక్, హరి రావూరి అశోక్, బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, వివిధ జిల్లాల ఎస్సీ మోర్చా అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో డప్పు కళాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులపై నిర్బంధాన్ని ఖండించిన వామపక్ష పార్టీలు

-సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి





కడప, అక్టోబర్ 11 కదిలించే వార్త

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అక్టోబర్ 10న ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపును నిరసిస్తూ శాంతియుత ఆందోళనకు పిలుపునిచ్చిన విద్యార్థులు, యువజన నాయకులపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధం, అక్రమ అరెస్టులకు పాల్పడటాన్ని వామపక్ష పార్టీలు ఖండించాయి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. కడప ఓంశాంతి నగర్‌లోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఆర్ఎస్పీ రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు అంకన్న, బహుజన జేఏసీ అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడారు. నిరసనలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన విద్యార్థులను అడ్డుకోవడం, నిర్బంధించడం, విజయవాడలోనూ విద్యార్థులపై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామిక హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపుపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సమగ్ర విచారణ జరపాలని వారు కోరారు. నిర్బంధించిన విద్యార్థులు, యువజన నాయకులను వెంటనే విడుదల చేసి, వారిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాజేంద్ర ప్రసాద్, గోపి, హరి పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

-జిల్లా వైద్య అధికారి బాలకృష్ణ నాయక్




తిరుపతి రూరల్ కదిలించే వార్త 11 అక్టోబర్

తిరుపతిలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈరోజు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఎ. బాలకృష్ణ నాయక్ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎస్వీ మెడికల్ కాలేజ్ వరకు కొనసాగింది. బాలికల భద్రత– మనందరి బాధ్యత, బాలిక చదువు దేశానికి వెలుగు, బాల్యవివాహాలను అరికడదాం– బాలికల భవిష్యత్తును కాపాడుదాం, భ్రూణహత్యలను నివారిద్దాం– స్త్రీ జాతిని నిలబెడదాం అనే నినాదాలతో ఈ ర్యాలీ కొనసాగింది. ఎస్వీ మెడికల్ కాలేజ్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీ అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయ సభా భవనం నందు సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 11వ తేదీన జరుపుకుంటారని, ప్రతి ఒక్కరూ ఆడబిడ్డల పట్ల వివక్ష చూపకుండా వారి అభ్యున్నతికి పాటుపడాలని వారికి అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించాలని అప్పుడే సమాజం మరియు దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టాలని భ్రూణ హత్యలను నివారించాలని లింగ సమానత్వాన్ని పాటించాలని ఆయన కోరారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు లింగ వివక్షను మానండి ,ఆడపిల్లలను రక్షించండి అనే అంశంతో కూడిన లఘు చిత్ర తయారీ పోటీలను నిర్వహించిందని, ఈ పోటీలలో శ్రీకాళహస్తి ఎస్ వి ఏ మెన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన రేవటి సంతకం అనే టైటిల్ తో కూడిన లఘు చిత్రం మొదటి బహుమతిని, సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రూపొందించిన లఘు చిత్రం ద్వితీయ బహుమతిని, నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన లఘు చిత్రం తృతీయ బహుమతిని పొందిందని ఆయన తెలిపారు . పి సి పి ఎన్ డి టి కమిటీ సభ్యులు డాక్టర్ మాధవి మరియు కె.వి రమణ మాట్లాడుతూ జిల్లాలో ఇంకా కొన్ని ప్రాంతాలలో బాల్యవివాహాలు ద్రోణ హత్యలు జరుగుతున్నాయని వాటి నివారించడానికి క్షేత్రస్థాయిలో వనిచేసే వైద్య ఆరోగ్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థల సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ప్రజలకు ఆడపిల్లల ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించాలని కోరారు. లఘు చిత్రాల తయారీలో మొదటి బహుమతి పొందిన వారికి 30 వేల రూపాయలు, రెండవ బహుమతి పొందిన వారికి 20వేల రూపాయలు, మూడవ బహుమతి పొందిన వారికి పదివేల రూపాయలు నగదు బహుమతిని చెక్కుల రూపంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ అందించారు. మరియు లఘు చిత్రీకరణలో పాల్గొన్న వారందరికీ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సంతకాలతో కూడిన ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కార్యాలయ ప్రోగ్రామ్ అధికారులు, సిబ్బంది, పి సి పి ఎన్ డి టి కమిటీ సభ్యులు డాక్టర్ మాధవి(గైనకాలజీ ప్రొఫెసర్), ప్రగతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె.వి రమణ ,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రవిశంకర్ వారి సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గుర్రప్ప ,వారి సిబ్బంది, శ్రీకాళహస్తి మెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వాణిశ్రీ ,సూళ్లూరుపేట, నాయుడుపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ మురళి, ప్రసన్న లత, అధ్యాపకులు ,లఘు చిత్ర పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, వద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు సిబ్బంది దితరులు పాల్గొన్నారు.

మామిడాడలో వైసీపీ శ్రేణులకు ఐడీ కార్డుల పంపిణీ

-పాల్గొన్న జగ్గంపేట వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం

-కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా భరోసా



జగ్గంపేట అక్టోబర్ 11 (కదిలించే వార్త) :

జగ్గంపేట నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రత్యేక చర్యలు వేగవంతమయ్యాయి.ఇందులో భాగంగా జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, వివిధ కమిటీల సభ్యులకు అధికారిక గుర్తింపు కార్డుల (ఐడీ కార్డులు) పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా శ్రేణులు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని ఈ వేదికగా నాయకులు పిలుపునిచ్చారు.మామిడాడ గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శరకణం అచ్చిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, జగ్గంపేట వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ తోట నరసింహం ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు స్వయంగా ఐడీ కార్డులను అందజేసి వారిలో ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు ఇవ్వడమే ఈ ఐడీ కార్డుల ప్రధాన ఉద్దేశమన్నారు.ఐడీ కార్డులు పొందిన ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున రూ. 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్లు ఆయన ప్రకటించారు.ఇది పార్టీ శ్రేణులపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న అపారమైన ప్రేమకు, వారి సంక్షేమంపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత శక్తివంతం చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలవాలని శ్రేణులకు సూచించారు.జగ్గంపేట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ గ్రామ శ్రేణులు సమిష్టి కృషితో ముందుకు సాగి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండాను నగర్వంగా ఎగరవేయాలని కోరారు. అలాగే, మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ తోట నరసింహంను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే మనందరి తక్షణ కర్తవ్యమని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకుడు రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం,రాష్ట్ర పబ్లిసిటీ విభాగం సభ్యుడు రామకుర్తి జగాలు, మామిడాడ గ్రామ అధ్యక్షుడు అతికినశెట్టి తమ్మారావు, జగ్గంపేట గ్రామ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, గుర్రం మహాలక్ష్మి, సూరిబాబుతో పాటు పలువురు గ్రామ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు











-శ్రీ మత్స్యావతార అలంకరణలో స్వామి

కదిరి పట్టణం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము – 515591, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 – 221066, 221366 [illegible] క్షౌవ [illegible]

-శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు -2026

శ్రీవారి ఆలయములో 11.10.2026 నుండి 20.10.2026 వరకు దశరా శరన్నవరాత్రి అలంకార మహోత్సవములు జరుగును దశరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా మొదటి వరోజు నేడు 11.10.2026 వతేదిన స్వామి వారి శ్రీ మత్స్యావతార అలంకరణలో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నృసింహ స్వామి వారు..

-దశావతారులు ప్రసిద్ధం యొక్కప్రాముఖ్యత

శ్రీమన్నారాయణుడు జగత్తును సృష్టించాలి అనుకున్నప్పుడు రజోగుణాన్ని తీసుకొని బ్రహ్మ అన్న నామంతో సృష్టి చేస్తాడు. రక్షించాలి అనుకున్నప్పుడు సత్వగుణాన్ని తీసుకొని విష్ణువు అన్న నామంతో రక్షిస్తాడు. సంహరించాలి అనుకున్నప్పుడు తమోగుణాన్ని తీసుకొని రుద్ర నామం తో సంహరిస్తాడు. సూక్ష్మ దృష్టితో చూస్తే ఈ మూడు రక్షణకే. అవసరమైనపుడు సృష్టించడం, అవసరం లేని దాన్ని తప్పించడం, ఈ రెండూ రక్షణలో భాగమే. క్షీరసాగరమున ఆదిశేషునిపై పడుకుని ఉన్న స్వామి " సహస్ర శీర్ష పురుష: సహస్రాక్ష: సహస్రపాత్" అని చెప్పినట్టుగా పరమాత్మ విశ్వరూపమే అన్ని అవతారాలకు ఆధారం. స్వామి అవతారాలు అనంతాలైనా దశావతారులు ప్రసిద్ధం కాగా ప్రధానంగా పురాణాల్లో పేర్కొనబడినవి 24 అవతారాలు. ఈ అవతారాల వైశిష్ట్యం, వైభవం, విశేషాలు, ధర్మ సూక్ష్మాలు తెలుసుకోదగినవి. సృష్టి కార్యంలో అలసిన బ్రహ్మ ఆ కల్పాంత సాయంసంధ్యలో రవ్వంత కునుకు తీసెను.. ఇదే అదనుగా చూసుకొని హయగ్రీవుడనే రాక్షసుడు బ్రహ్మదగ్గరనుండి వేదాలను చేజిక్కించుకొని మహాసముద్రంలోకి ఉరుకెత్తాడు.. శ్రీమన్నారాయణుడు మత్స్యరూపంలో ఆ రాక్షసుని వెదకి, చంపి, వేదములను తిరిగి తెచ్చి బ్రహ్మకిచ్చాడు.. ఆ రాక్షసుడిని సంహరించిన విధం పోతన భాగవంలో ఇలా వర్ణించాడు మత్స్యావతారం విశిష్టిత మహాప్రళయం సంభవించినప్పుడు భూమిని పడవగా చేసి సప్త ఋషులను, కొందరు ముఖ్యులైన ప్రజాపతులను ఆ పడవలో ఉంచి వాసుకిని తాడుగా తన కొమ్ముకు కట్టుకుని ప్రళయకాలం మొత్తం సముద్రంలో పడవను తిప్పెను మత్స్యావతార ములో ఉన్న విష్ణుమూర్తి అదే సమయంలో నిద్రాముద్రలో ఉన్న బ్రహ్మ నుండి వేదాలను అపహరించుకుని వెళ్లిన సోమకాసురుడిని తన కొమ్ముతో చీల్చి వధించి వేదాలను రక్షించిన అవతారం మత్స్యావతారము. Follow For Official more info like & follow FlowtotheOfficiallinks:::-https://www.instagram.com/slns_temple_kadiri/ https://www< facebook. com/Lakshmi Narasimha SwamyKadiri PageleT౨Y-U°B-Ÿ·Œ¯qs«d¾+V°౨K«$T-y-5]-<0ek¿œqeTT-²£~]-[°¼DeTT- https://www .facebook. com/profile. php?idR100089703767794 Donations/ Sevas / Darshanam / the Below link for Official Govt Website https://www.aptemples.ap.gov.in/en-in/home search temple and type kadiri then display in Devasthanam Name.

రేపు 12న రేవెన్యు భవన్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

-అర్జీలను "meekosam.ap.gov.inμ' వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు

-అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

-జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,అక్టోబర్,11:

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్) లో రేపు జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుంది. ఈ నెల 12న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా రేవెన్యు భవన్కు వచ్చే అవసరం లేకుండా "meekosam.ap.gov.in" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

మల్లేపల్లి కొత్తూరులో ఘనంగా దేవి శరన్నవరాత్రి సంబరాలు

-మొదటి రోజు బాల త్రిపురసుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ







గండేపల్లి,అక్టోబర్ 11 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం మల్లేపల్లి కొత్తూరు బ్రిడ్జి దగ్గర వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయ వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో మొదటిరోజు బాలా త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.?ఈ పూజా కార్యక్రమాలు గ్రామ పురోహితుడు చింతా అరుణ కుమార్ శర్మ పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో సాగాయి.ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, అర్చనలు జరిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి-తోట నరసింహం





-జగ్గంపేట నియోజకవర్గంలో వైసీపీ ఐడీ కార్డుల పంపిణీ చేసిన తోట నరసింహం,తోట రాంజీ

కిర్లంపూడి,అక్టోబర్ 11 (కదిలించే వార్త)

కృష్ణవరం, గంగంపాలెం, తిరుమలాయపాలెం గ్రామాల్లో వైసీపీ గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.కృష్ణవరంలో రాష్ట్ర వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ, గంగంపాలెం, తిరుమలాయపాలెం గ్రామాల్లో జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జి, మాజీ మంత్రి తోట నరసింహం పాల్గొని పార్టీ శ్రేణులకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కృష్ణవరంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పుర్రె వద్మారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్సీపీ వ్యవసాయ విభాగం అధికార ప్రతినిధి ఆడారి రాజబాబు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు పలికెల గంగరాజు, జిల్లా బీసీ విభాగం ఉపాధ్యక్షుడు దాడి రాజా, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు పాఠంశెట్టి కృష్ణమూర్తి, బూత్ కమిటీ అధ్యక్షుడు పల్లెల వెంకట అప్పలరాజు (అరుబోలు వాసు), విద్యార్థి విభాగం అధ్యక్షుడు నకిరెడ్డి సుధాకర్, జిల్లా కార్యదర్శి బేరి వీర వెంకట సత్యనారాయణ (బాబ్జి), జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి ఓలేటి రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు పెనగంటి రాజేష్, మండల ఉపాధ్యక్షుడు పాముల చంటి, వాలంటరీ విభాగం అధ్యక్షుడు అడబాల సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శి అడబాల నాగు, కార్యవర్గ సభ్యుడు గెంజి శేఖర్, పాముల వీరబాబు తదితరులు పాల్గొన్నారు. గంగంపాలెంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొదిరెడ్డి శ్రీనుబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ విభాగం కార్యదర్శి దాసరి చినబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర వీరబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పాటి రాంబాబు, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, క్రైస్తవ విభాగం కార్యదర్శి అంబటి అబ్రహం, ఆర్టీఏ విభాగం ప్రధాన కార్యదర్శి నున్నం రాంబాబు, రౌతు జోగేశ్వరరావు, మాజీ సర్పంచులు కనిశెట్టి నాగశేషు, దొడ్డి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సీత దుర్గబాబు, ద్వారంపూడి నాగిరెడ్డి, ఆడారి వీరాస్వామి, ఆడారి గణపతి, కనిశెట్టి సత్యనారాయణ, కనుసు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. తిరుమలాయపాలెంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బట్టేటి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ విభాగం కార్యదర్శి దాసరి చినబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర వీరబాబు, గోకవరం మండల పార్టీ అధ్యక్షుడు పాటి రాంబాబు, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, అంబటి అబ్రహం, నున్నం రాంబాబు, రౌతు జోగేశ్వరరావు, పురంశెట్టి పెదబాబు, పురంశెట్టి నరేంద్ర, మనే బుజ్జి, దాకారపు దుర్గాప్రసాద్, ఓమ్మి కృష్ణ తదితర గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతాలు పాఠశాలకు సమీపంలో సెల్ టవర్ నిర్మాణం

-తీవ్ర ఆందోళనలో గుర్రప్పాలెం గ్రామస్తులు





జగ్గంపేట,అక్టోబర్ 11 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ప్రైవేట్ సెల్ టవర్ కలకలం రేపుతోంది. జనావాసాలు, చిన్నారులు చదువుకునే పాఠశాలకు అతి సమీపంలో టవర్ ఏర్పాటు చేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ?గ్రామాన్ని ఆనుకుని ఉన్న ఎస్సీ కాలనీకి సమీపంలోని దాట్ల సూర్యనారాయణ రాజు పామాయిల్ తోటలో ఈ ప్రైవేట్ సెల్ టవర్ నిర్మాణం జరుగుతోంది.అయితే ఈ నిర్మాణ ప్రాంతానికి కేవలం 20 మీటర్ల దూరంలోనే సుమారు 500 మంది విద్యార్థులు అభ్యసిస్తున్న 'నెహ్రూ ఇంగ్లీష్ మీడియం స్కూల్' ఉంది.అలాగే దీనికి పక్కనే 'జగనన్న ఇళ్ల స్థలాలు' కూడా ఉన్నాయి.నివాస ప్రాంతాలు పాఠశాలకు ఇంత దగ్గరలో సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు.టవర్ నుంచి వెలువడే హానికరమైన రేడియేషన్ ప్రభావంతో పాఠశాలలో చదువుకునే చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరియు స్థానికులందరూ తీవ్ర అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాణాలతో చెలగాటలాడే ఈ సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గోకవరంలో వైభవంగా ప్రారంభమైన కనకదుర్గమ్మ 24వ శరన్నవరాత్రి మహోత్సవాలు

-అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు దంపతులు

-నవరాత్రి మహోత్సవాల లైటింగ్ కు కంబాల రూ.10 లక్షల విరాళం

-అలయంలో పుష్పలంకరణకు రూ. 1.50 లక్షల విరాళం


గోకవరం అక్టోబర్ 11 (కదిలించే వార్త):





తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం దేవిచౌక్ శ్రీశ్రీశ్రీ కనక దుర్గమ్మ 24వ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఉదయమే దేవిచౌక్ అమ్మవారి ప్రధానార్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ సన్నాయి, మేళా తాళాలతో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు , జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు వద్మావతి దేవి గంగారత్నం, దంపతులను దేవిచౌక్ అమ్మవారి ఆలయ వద్దకు తీసుకువచ్చారు.ఆలయంలో కలశ స్థాపన, పుణ్యవచనం, సర్వ దేవత మండపారాధన, గోపూజ, అఖండ దీపారాధన,పూజా కార్యక్రమాలు కంబాల శ్రీనివాసరావు దంపతులు, ఘనంగా నిర్వహించారు.అనంతరం అర్చకులు జగన్నాథరావు శర్మ ఇంటి వద్ద నుంచి అమ్మవారి గుడి వరకు సాంప్రదాయ బద్దంగా, అమ్మ వారి కిరీటం, ఆభరణాలను ఊరేగింపుగా తీసుకువచ్చి, అమ్మవారికి అలంకరించారు.ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారన్నారు.కనకదుర్గమ్మ వారి శరన్నవరాత్రి వేడుకలు అందరూ కలిసి కట్టుగా ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు.ఈ సంవత్సరం అమ్మవారి ఉత్సవాల లైటింగ్ నిమిత్తం రూ.10 లక్షలు, అలయంలో పుష్పలంకరణకు రూ.1.50 లక్షలు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే ఉత్సవాలకు ఎటువంటి లోటు లేకుండా నిర్వహించుకోవడానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తాన్నన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, గ్రామ పెద్దలు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.బి

కూటమి పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ కరువు



-రెండున్నరేళ్లుగా అనంతపురంలో దౌర్జన్యాలు

-స్థానిక ఎన్నికల్లో డబ్బులు వెదజల్లి గెలవాలని ప్రయత్నాలు

-కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి నేతలకు ప్రజలు బుద్ధి చెప్పాలి

- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురం నగరంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని వైసీపీ జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. త్వరలో జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో డబ్బులు వెదజల్లి ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో కూటమి నేతలు ఉన్నారని.. అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. ఆదివారం నగరంలోని నవోదయ కాలనీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమంకు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ హయాంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంతో ముందుకు వెళ్లామన్నారు. కానీ నేడు అలాంటి పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాలను అటకెక్కించారని విమర్శించారు. రెండున్నరేళ్లుగా అనంతపురం నగరంలో ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోగా గతం కంటే పింఛన్లను తగ్గించారని తెలిపారు. కూటమి పాలనలో దౌర్జన్యాలు పెరిగిపోయాయని, ప్రజల బిక్కుబిక్కుమంటూ బతికే పరిస్థితి వచ్చిందన్నారు. నవోదయ కాలనీ వైఎస్ఆర్సీపీకి పెట్టనికోటగా ఉందన్నారు. డివిజన్లు విభజించినా అందరూ సమిష్టిగా పని చేసి గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. నేతల మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే వాటిని వీడాలని కోరారు. వైసీపీ హయాంలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలోనే వైఎస్ జగన్, చంద్రబాబు పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించారని తెలిపారు. వైఎస్ఆర్సీపీ బలోపేతమే లక్ష్యంగా కమిటీలు వేశామని, కొత్తగా పదవులు కూడా ఇచ్చినట్లు తెలిపారు. ఐడీ కార్డులు అనేవి కార్యకర్తలకు గుర్తింపుతో పాటు భవిష్యత్లో గౌరవం తెచ్చిపెడుతాయన్నారు. కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో 40,41,43 సచివాలయం అధ్యక్షులు సంపంగి రామాంజనేయులు, పి శ్రీనివాసులు, జయసింహారెడ్డి-ాయకులు నాగార్జున రెడ్డి,లింగాల రమేష్,సాకే చిరంజీవి,బెస్త తిరుపాల్,శ్రీనివాసులు,కొర్రపాడు హుస్సేన్ పీరా, సంపంగి రవికుమార్ గుజ్జుల నారాయణ, సాకే రామాంజనేయులు, గుజ్జుల నాగరాజు సిద్ధరాంపురం శ్రీరాములు ఆటో రామంజి, బాబావలి, హుస్సేను, దివాంజిరావు, జయసింహారెడ్డి చంద్రనాయక్,నగేష్,నారాయణరెడ్డి, నంగమేష్, పోలేరు, సాకే శివ శంకర్, మోహన్,మణికంఠ,తేజ,మధు, వెంకట్, చరణ్ రామ్ మోహన్ రెడ్డి వెంకటేష్ రాయల్, జ్ఞానేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, రామచంద్ర, రమణారెడ్డి, రమణమ్మ, లక్ష్మీనారాయణమ్మ, పర్వీనా, సైదాబీ, గంగ రత్న, మున్ని, చంద్రకళ,

అభయ దుర్గమ్మను దర్శించుకున్న తుమ్మలపల్లి రమేష్



కిర్లంపూడి, అక్టోబర్ 11 (కదిలించే వార్త) :

విజయదశమి శరన్నవరాత్రుల సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండల కేంద్రంలోని కుమ్మరి వీధిలో కొలువై ఉన్న శ్రీ అభయ దుర్గమ్మ అమ్మవారిని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలవల్లి రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గంధం ప్రభాకర్, దాడి చిన్న బుజ్జి, చిక్కాల కల్కి భగవాన్, నాగబోయిన శివ,కాయల మణికంఠ,గునూరు సందీప్, కనిరెడ్డి వీరబాబు, నక్క వీరబాబు, మరిసే రాము, కనిరెడ్డి గణేష్, చిక్కాల కల్కి రామ్, కొలమూరు బుజ్జి, గోకేడ రమణ,చక్రవర్తుల శీను, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రులు సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేక పూజలు

కిర్లంపూడి అక్టోబర్ 11,(కదిలించే వార్త):



విజయదశమి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారు ఆదివారం బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలవల్లి రమేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాల త్రిపుర సుందరి అవతారంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు

కనకదుర్గమ్మకు రూ.75 వేల వెండి ఖడ్గం

సమర్పించిన మడగల పెద్ద కాపు,వరలక్ష్మి దంపతులు

-జె.కొత్తూరులో భక్తి పారవశ్యం

-అమ్మవారికి ఖడ్గ అలంకరణ చేసిన పెద్దకాపు

కుమారులు నూకరాజు, సాయి కుటుంబం

జగ్గంపేట అక్టోబర్ 11(కదిలించే వార్త)



విజయదశమి సందర్భంగా శరన్నవరాత్రులు ప్రారంభమైన తొలిరోజు జగ్గంపేట మండలం జె. కొత్తూరులో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో భక్తి శ్రద్ధలు వెల్లివిరిశాయి.జె. కొత్తూరు గ్రామానికి చెందిన దాతలు మడగల పెద్దకాపు (అప్పారావు) వరలక్ష్మి దంపతులు తమ కుమారులు నూకరాజు, సాయి లతో కలిసి అమ్మవారికి సుమారు రూ.75,000/- విలువైన వెండి ఖడ్గాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించి అలంకరించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. వెండి ఖడ్గంతో అమ్మవారు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నక్కిరెడ్డి శివ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శరన్నవరాత్రుల శుభారంభం

-అమ్మవారి ఆశీస్సులు అందుకున్న యువనేత జ్యోతుల నవీన్

-జగన్మాత ఆశీస్సులతో నియోజకవర్గమంతా సుభిక్షంగా ఉండాలి

-జ్యోతుల నవీన్ ఆకాంక్ష





జగ్గంపేట,అక్టోబర్ 11(కదిలించే వార్త):

శ్రీ దేవి శరన్నవరాత్రుల ప్రారంభోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, యువనేత జ్యోతుల నవీన్ వలు దేవి ఆల యాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి జగన్మాత ఆశీస్సులు అందుకున్నారు.ముందుగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి మండపాన్ని దర్శించుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు.అనంతరం జగ్గంపేట పురాన్ని కాచి కాపాడే గ్రామదేవత శ్రీ రావులమ్మ ఆలయానికి చేరుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ "ఈ శరన్నవరాత్రులు అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, జగన్మాత ఆశీస్సులతో మన జగ్గంపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్రమంతా సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు.ఆలయాల వద్ద భక్తులు, స్థానిక నాయకులు నవీన్ కి ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట మండల తెలుగుదేశం అధ్యక్షులు జీను మణి బాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రాయి సాయి, బూత్ కన్వీనర్ బండారు నాని, కొత్త ప్రసాద్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్లోబల్ హార్టికల్చర్ హబ్ -- రాయలసీమ రైజింగ్"లో భాగంగా అక్టోబర్ 12 నుంచి 17 వరకు 'Global Horticulture Hub - వారోత్సవాలు'.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ -- రాయలసీమ రైజింగ్" కార్యక్రమంలో భాగంగా, రాయలసీమ సమగ్ర ఉద్యాన అభివృద్ధి కార్యక్రమం (Rayalaseema Integrated Horticulture Development Programme -- RIHDP) పథకాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అనంతపురము జిల్లాలో అక్టోబర్ 12 నుంచి 17వ తేదీ వరకు "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలT -- GHH Varotsavalu" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఓ. ఆనంద్, ఐ.ఏ.ఎస్. తెలిపారు. – జిల్లాలో గుర్తించిన అన్ని రైతు సేవా కేంద్రాల (RSKs) పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, సమగ్ర ఉద్యాన అభివృద్ధి కార్యక్రమంలోని వివిధ పథకాలు, వాటి అర్హత ప్రమాణాలు, ప్రభుత్వం అందించే సహాయం తదితర అంశాలను రైతులకు వివరించనున్నారు. అదే సమయంలో వథకాల వారీగా ఆసక్తి, అర్హత కలిగిన రైతుల నుంచి రైతు సేవా కేంద్రాల స్థాయిలోనే దరఖాస్తులు స్వీకరించనున్నారు.కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. సంబంధిత ఉద్యాన అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాల నిర్వహణను వర్యవేక్షించి, రైతులకు పూర్తి స్థాయిలో సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల స్థాయిలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్లు, వీఆఓలు కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతిరోజూ వథకాల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలను నివేదించాల్సి ఉంటుంది. ప్రతి అర్హత గల రైతుకు పథకాలపై సమాచారం అందేలా చర్యలు తీసుకుని, ఆసక్తి కలిగిన రైతుల నుంచి పూర్తి వివరాలతో దరఖాస్తులను రైతు సేవా కేంద్రాల వద్దే స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, సన్నకారు రైతులు, ఎస్సీ/ఎస్టీ రైతులు మరియు మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నోటిఫై చేసిన క్లస్టర్ గ్రామాల్లో ముందుగా పూర్తి స్థాయిలో పథకాల అమలుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కావున జిల్లాలోని అర్హులైన ఉద్యాన రైతులందరూ అక్టోబర్ 12 నుంచి 17వ తేదీ వరకు తమ సమీప రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి, ×ణణూ పథకాల వివరాలు తెలుసుకొని, తమకు వర్తించే పథకాల కింద దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అక్టోబర్ 12న కలెక్టరేట్ వద్ద సీపీఐ(ఎం) ధర్నా

-కరువు బాధిత రైతులకు తక్షణ పరిహారం చెల్లించాలి -- ఓ. నల్లప్ప



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

అనంతపురం జిల్లాలో కరువు తీవ్రతతో రైతులు పంటలు కోల్పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప విమర్శించారు. కరువు సమస్యలపై నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో పరిహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. రాయదుర్గం, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాలను వెంటనే కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు, వర్షాభావంతో పంటలు వేయలేని రైతులకు ఎకరాకు రూ.30 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాకు రూ.20 వేల కోట్ల ప్రత్యేక కరువు ప్యాకేజీ మంజూరు చేయడంతో పాటు రైతుల రుణభారాన్ని తగ్గించి, కౌలు రైతులకు న్యాయం చేయాలని కోరారు. గ్రామాల్లో తాగునీరు, పశుగ్రాసం అందుబాటులో ఉంచాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టకుండా కాలయాపన చేయడం బాధ్యతారాహిత్యమని ఓ. నల్లప్ప విమర్శించారు. కరువు బాధిత రైతుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 12, సోమవారం ఉదయం 10 గంటలకు అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్పతో పాటు ఎన్. నాగేంద్ర కుమార్, వి. రామ్ రెడ్డి, బాలరంగయ్య, ముత్తుజ, వెంకటనారాయణ, వలి, ప్రకాశ్, మాసుద్ వలి, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఎమ్మెల్యే దగ్గుపాటి భారీ అభివృద్ధి పనుల జోరు









-ఒకే రోజు రూ.3.84 కోట్లతో అభివద్ధి పనులకు భూమి పూజలు

-రూ. 2.70 కోట్లతో మున్సిపల్, పల్లె పండుగ కింద

రూ.1.13కోట్లతో పనులు

-ఎన్టీఆర్ మంజూరు చేసిన 30 ఏళ్ల నాటి ధోబీఘాట్‌కు మహర్దశ

-డంపింగ్ యార్డ్ లేని అనంతను చూస్తారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మరోసారి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభివృద్ధి పనుల జోరు కనిపించింది. ఒకే రోజు రికార్డు స్థాయిలో మొత్తం రూ.3.84 కోట్ల వ్యయంతో పలు డివిజన్లలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన ఆదివారం ఘనంగా భూమి పూజలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి రాజీవ్ కాలనీ పంచాయితీలో పల్లె పండుగ3.0 ద్వారా నూతన సిసి రోడ్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూమి పూజ నిర్వహించారు. రూ.27లక్షలతో రాజీవ్ చిల్డ్రన్ పార్క్ లో వలు పనులు, శారదా నగర్‌లో రూ.42లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రైన్, సాయి నగర్, జీసెస్ నగర్, అశోక్ నగర్, గంగానగర్ పరిసరాల్లో మొత్తం రూ.1.32కోట్లతో సీసీ రోడ్ల వనులు, అశోక్ నగర్, సంగమేష్ నగర్ ప్రాంతాల్లో రూ.49.48 లక్షలతో సీసీ డ్రైన్లు,కల్వర్టులు, అశోక్ నగర్‌లో రూ.20లక్షలతో కాంపౌండ్ వాల్, అరుణోదయ కాలనీ ధోబీఘాట్‌లో రూ.18.70లక్షలతో వాటర్ టబ్‌ల వునర్నిర్మాణ వనులకు భూమి పూజలు చేశారు. అలాగే పల్లె పండుగ-2 కింద నారా లోకేష్ కాలనీలో రూ.1.13కోట్లతో 6పనులు, రాజీవ్ కాలనీ, రామయ్య కాలనీలో రూ.0.67లక్షలతో 7పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఒక ప్రణాళికాబద్ధంగా నగర రూపురేఖలను మారుస్తున్నామని చెప్పారు. నగరంలో గత 30 నుండి 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో దీర్ఘకాలిక సమస్యలకు తాము పరిష్కారం చూపించామన్నారు. దాదాపు 30 ఏళ్ల క్రితం అరుణోదయ కాలనీలో నందమూరి తారకరామారావు గారు రజకుల కోసం దోబీఘాట్ మంజూరు చేశారన్నారు. కాలక్రమేణా పాడైపోయిన ఆ దోబీఘాట్ మరమ్మతులు, ఆధునీకరణ పనులను ఈరోజు నా చేతుల మీదుగా తిరిగి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేవలం ఈ రెండేళ్ల కాలంలోనే నగరంలో రూ. 300 కోట్లతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కోటి 85 లక్షల టన్నుల చెత్తను పేరుకుపోయేలా చేసిందని, నగరంలో కూడా 3 లక్షల టన్నులతో డంపింగ్ యార్డ్ పెద్ద సమస్యగా మారిందన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రూ. 17 కోట్లతో సరికొత్త ఫ్రెష్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ తీసుకువస్తున్నామని చెప్పారు. మరో రెండు నెలల్లో నగరంలో పూర్తి స్థాయిలో చెత్తను క్లియర్ చేస్తామని, భవిష్యత్తులో ఇక్కడ డంపింగ్ యార్డ్ అనేదే కనిపించకుండా చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల సహకారంతో మరిన్ని ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు









-కోర్టుల ద్వారా అడ్డుకున్నా.. పార్టీ తరుపున బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తాం

-స్పష్టం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

-రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ

-వందలాదిగా పాల్గొన్న పార్టీ శ్రేణులు, బీసీ నాయకులు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ప్రధాన్యత లేకుండా చేస్తున్న వైసీపీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి ఖరారు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో టవర్ క్లాక్ సర్కిల్ వద్ద ఈ భారీ ర్యాలీ ప్రారంభమైంది. వేలాదిమంది బీసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. టవర్ క్లాక్ నుంచి ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన సాగింది. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ బీసీలంటే టీడీపీ, టీడీపీ అంటే బీసీలన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచే స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించారని గుర్తుచేశారు. 1987లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ఇస్తే, 1995లో సీఎం చంద్రబాబు నాయుడు దాన్ని 34 శాతానికి పెంచారని వివరించారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి, దాదాపు 11 వేల మంది బీసీలకు పదవులు లేకుండా ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. 34శాతం రిజర్వేషన్ల కోసం తాము హైకోర్టు, సుప్రీంకోర్టులకు వెళ్లినా వైసీపీ అడ్డుకుందని విమర్శించారు. కోర్టుల ద్వారా అడ్డుకున్నా.. పార్టీ వరంగా బీసీలకు 34శాతం రిజర్వేషన్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శ్రీకాకుళంలో అచ్చెన్నాయుడు నుంచి పెనుకొండలో సవితమ్మ వరకు ఎంతో మంది బీసీలను మంత్రులను చేశారని, అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎంపీ స్థానాలు, జిల్లా పార్టీ అధ్యక్ష పదవి కూడా బీసీలకే ఇచ్చి గౌరవించామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తూ వారి వెంట నడుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీల పితామహుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కోర్టుల ద్వారా చట్టబద్ధంగా ఇబ్బందులు సృష్టించాలని వైసీపీ చూసినప్పటికీ, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం ప్రాతినిధ్యం కల్పించి తీరుతుందని స్పష్టం చేశారు. గతంలో బీసీ సబ్ ప్లాన్ ద్వారా కూడా బీసీలకు న్యాయం చేశామని గుర్తుచేశారు. బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వైసీపీకి రాబోయే రోజుల్లో బీసీ సమాజం గట్టి బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. బీసీలు ఎక్కడున్నా సరే వారికి టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి న్యాయం చేస్తుందన్నారు.

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

-ఈనెల 12వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ

-సోమవారం ఉదయం 10 గంటల నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..

-రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి

-కలెక్టరేట్ పిజిఆర్ఎస్ కి వచ్చే అర్జీదారులకు న్యాయ సలహాలు, న్యాయ అవగాహన కొరకు జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ వారి లీగల్ సర్వీసెస్ క్లినిక్ ఏర్పాటు ..

-జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనశీయిఎ.ఖజూ.స్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జిఓ వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ వరిధిలోని అన్ని ఫిర్యాదుల వరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

-ఈనెల 12వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :

ఈనెల 12వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 10:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 10:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. – ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్థిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్‌అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 10:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎన్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది. కలెక్టరేట్ పిజిఆర్ఎస్ కి వచ్చే అర్జీదారులకు న్యాయ సలహాలు, న్యాయ అవగాహన కొరకు జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ వారి లీగల్ సర్వీసెస్ క్లినిక్ ఏర్పాటు : – జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో, ప్రధానంగా న్యాయపరమైన విషయాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్న ప్రజలకు తగిన న్యాయ అవగాహన మరియు మార్గదర్శకత్వం అందించడానికి ఒక ప్యానెల్ లాయర్ మరియు ఒక పారా లీగల్ వాలంటీర్ (పిఎల్‌వి)ని నియమించడం జరిగింది. జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సిబ్బంది కూడా కలెక్టరేట్ పాల్గొని లీగల్ సర్వీసెస్ క్లినిక్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఓట్లను తొలగించి ప్రజాస్వామ్యం ఖూనీ

-జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

సామాన్యుల ఓట్లు తొలగించి బీజేపీ ప్రభుత్వం పాపం మూటకట్ట కుందని సూత్రదారి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు.ఆదివారం అనంతపురం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఢిల్లీ జంతర్ మంతర్ లో కాక్రోచ్ జనతా పార్టీ యువత ఆధ్వర్యంలో బీజేపీ,సీఈసీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలకు సంఘీభావంగా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..దేశ రాజధాని ఢిల్లీలో సామాన్యుల ఓట్లను తొలగించిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది ఢిల్లీని చుట్టముట్టారని దింతో ఉద్యమకారులను అణిచివేయడానికి ఢిల్లీ ఒక సైనిక కోటగా మారిపోయిందన్నారు.ధర్నాకు పిలుపునిచ్చిన సీజేపీ వ్యవస్థాపకులు అభిజిత్ దీపక్కీలక నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాను మధ్యలోనే అరెస్టు చేయడం దారుణమన్నారు.జెన్ జీ యువతను అడ్డుకోవడానికి 250రైళ్లు రద్దు చేసి 45 మెట్రో స్టేషన్లు మూసి ఇంటర్ నెట్ అపి ఏకంగా 30వేల మంది పోలీస్ బాలగాలు దించారంటే కేంద్రానికే వణుకువుట్టించారని ఇప్పటికైనా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసి క్రిమినల్ కేసు నమోదు చేయించాలి లేదంటే బీజేపీకి మనుగడ ఉండదన్నారు.ఉద్యమకారులపై ప్రైవేటు వ్యక్తులు చొరబడి పోలీసుల సమక్షంలోనే భౌతిక దాడులు చేస్తున్న మౌనం వహించడం ఘోరమన్నారు.ఓటు చోరీ ఉద్యమం అంతర్జాతీయ స్థాయికి చేరుకుందని యువతపై నిర్భందాన్ని ఐక్య రాజ్య సమితి అందోళన వ్యక్త పరిచిందని దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ వామపక్ష పార్టీలు ప్రజాస్వామిక అభ్యుదయవాదులు మహిళలు విద్యార్థులు ఐఖ్యంగా సంపూర్ణ మద్దతు తెలవడం శుభపరిణామన్నారు.సర్ ప్రక్రియలో దేశంలో 13కోట్ల 54లక్షల ఓట్లు తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖని చేయడమే కాక అడ్డదారిలో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వంకు పాలించే అర్హత లేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వద్దతిలో ప్రజల కనీస హక్కుల సాధన కోసం పోరాటం చేస్తున్న జెన్ జీ ఉద్యమాలకు అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు.భారత్ బహుజన ప్రంట్ =ఖ ఓబులేష్,బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి శిరిశాల అంజి.రజక సంఘం ఈశ్వరయ్య.పూసల సంఘం తిక్కన్న,శేషు.జేఏసీ నాయకులు.శ్రీధర్,అదాం,ఈరన్న,సాయి, మనోజ్, ఉపేంద్ర, నారాయణ స్వామి,అంకె హరి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఓట్లను తొలగించి ప్రజాస్వామ్యం ఖూనీ

-జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.సాకే హరి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

సామాన్యుల ఓట్లు తొలగించి బీజేపీ ప్రభుత్వం పాపం మూటకట్ట కుందని సూత్రదారి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు.ఆదివారం అనంతపురం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఢిల్లీ జంతర్ మంతర్ లో కాక్రోచ్ జనతా పార్టీ యువత ఆధ్వర్యంలో బీజేపీ,సీఈసీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలకు సంఘీభావంగా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..దేశ రాజధాని ఢిల్లీలో సామాన్యుల ఓట్లను తొలగించిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది ఢిల్లీని చుట్టముట్టారని దింతో ఉద్యమకారులను అణిచివేయడానికి ఢిల్లీ ఒక సైనిక కోటగా మారిపోయిందన్నారు.ధర్నాకు పిలుపునిచ్చిన సీజేపీ వ్యవస్థాపకులు అభిజిత్ దీపక్కీలక నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాను మధ్యలోనే అరెస్టు చేయడం దారుణమన్నారు.జెన్ జీ యువతను అడ్డుకోవడానికి 250రైళ్లు రద్దు చేసి 45 మెట్రో స్టేషన్లు మూసి ఇంటర్ నెట్ అపి ఏకంగా 30వేల మంది పోలీస్ బాలగాలు దించారంటే కేంద్రానికే వణుకువుట్టించారని ఇప్పటికైనా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసి క్రిమినల్ కేసు నమోదు చేయించాలి లేదంటే బీజేపీకి మనుగడ ఉండదన్నారు.ఉద్యమకారులపై ప్రైవేటు వ్యక్తులు చొరబడి పోలీసుల సమక్షంలోనే భౌతిక దాడులు చేస్తున్న మౌనం వహించడం ఘోరమన్నారు.ఓటు చోరీ ఉద్యమం అంతర్జాతీయ స్థాయికి చేరుకుందని యువతపై నిర్భందాన్ని ఐక్య రాజ్య సమితి అందోళన వ్యక్త పరిచిందని దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ వామపక్ష పార్టీలు ప్రజాస్వామిక అభ్యుదయవాదులు మహిళలు విద్యార్థులు ఐఖ్యంగా సంపూర్ణ మద్దతు తెలవడం శుభపరిణామన్నారు.సర్ ప్రక్రియలో దేశంలో 13కోట్ల 54లక్షల ఓట్లు తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖని చేయడమే కాక అడ్డదారిలో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వంకు పాలించే అర్హత లేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వద్దతిలో ప్రజల కనీస హక్కుల సాధన కోసం పోరాటం చేస్తున్న జెన్ జీ ఉద్యమాలకు అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు.భారత్ బహుజన ప్రంట్ =ఖ ఓబులేష్,బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి శిరిశాల అంజి.రజక సంఘం ఈశ్వరయ్య.పూసల సంఘం తిక్కన్న,శేషు.జేఏసీ నాయకులు.శ్రీధర్,అదాం,ఈరన్న,సాయి, మనోజ్, ఉపేంద్ర, నారాయణ స్వామి,అంకె హరి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ రిజర్వేషన్లు పేరుతో పదే పదే వంచన

-కమిషన్ నివేదికపై చర్చ, ఆమోదం లేకుండానే నాలుగు రోజుల్లో ప్రకటన

- వైఎస్సార్సీపీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ధ్వజం

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

తాడేపల్లి, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

జగన్ హయాంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం.. చంద్రబాబు పాలనలో హామీలకు తూట్లు -బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై రెండేళ్లుగా కాలూపన స్థానిక సంస్థల ఎన్నికల కోసం డెడికేటెడ్ కమిషన్ పేరుతో డ్రామా బీసీలకు వెన్నుపోటు పొడిచిందే కాకుండా టీడీపీ నేతల సంబరాలు జీవోల పేరుతో బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం.. చట్టబద్ధ రిజర్వేషన్లే మా డిమాండ్మేష్ గౌడ్ స్పష్టీకరణ తాడేపల్లి: రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికపై ఎటువంటి చర్చ జరగకుండా, అసెంబ్లీలో లేదా మంత్రివర్గంలో ఆమోదం లభించకుండా కేవలం నాలుగు రోజుల్లోనే నేరుగా ప్రకటన చేయడం చంద్రబాబు మోసపూరిత రాజకీయాలకు నిదర్శనమని వైఎస్సార్సీపీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆగస్టు 14న నివేదిక ఇచ్చిన తర్వాత, దానిపై సమగ్ర చర్చ జరగకుండా, తగిన ఆమోద ప్రక్రియ పూర్తయిందా అన్న స్పష్టత లేకుండానే ఆగస్టు 18న ప్రభుత్వం ప్రకటన చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. ఆగస్టు 19న జీవోలు జారీ చేసి బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని చెప్పడం, మరోవైపు టీడీపీ నాయకులు పాలాభిషేకాలు, ఊరేగింపులు, సంబరాలు చేసుకోవడం బీసీ సమాజాన్ని అవమానించడమేనని విమర్శించారు. బీసీల రిజర్వేషన్ల పేరుతో చంద్రబాబు ఆడుతున్న డ్రామాల వల్ల యావత్ బీసీ సమాజం తీవ్ర ఆవేదనకు, ఆగ్రహానికి గురవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చట్టబద్ధంగా అమలు చేయకుండా బీసీలను వంచించారని, న్యాయస్థానాల్లో ఎదురైన పరిణామాల తర్వాత కూడా ప్రభుత్వం తన వైఖరి మార్చుకోలేదని ఆరోపించారు. బీసీలకు నిజంగా న్యాయం చేయాలంటే పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసి, రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ గారి హయాంలో బీసీలకు కల్పించిన రాజకీయ ప్రాధాన్యం, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశాల కోసం తీసుకొచ్చిన చట్టం వంటి చర్యలను గుర్తుచేస్తూ, బీసీల హక్కుల కోసం వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగుతుందని రమేష్ గౌడ్ స్పష్టం చేశారు.

-ఆయన ఇంకా ఏమన్నారంటే...

ఎన్నికలొస్తేనే చంద్రబాబుకి బీసీలు గుర్తొస్తారు: టీడీపీకి ఎన్నికలు వచ్చినప్పుడే బీసీలు గుర్తుకొస్తారు, ఎన్నికలు అయిపోయాక ఇచ్చిన హామీలను మర్చిపోయి బీసీలను మోసం చేయడం అలవాటుగా మారింది. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు చట్టపరంగా 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. రెండేళ్ల పాటు కాలయాపన చేసి, చివరకు రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను నియమించి, ఆ కమిషన్ నివేదికపై సమగ్ర చర్చ జరపకుండా, తగిన ఆమోద ప్రక్రియపై స్పష్టత ఇవ్వకుండా హడావుడిగా ప్రకటనలు చేశారు. నివేదికపై చర్చ లేదు, ఆమోదం లేదు, కానీ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేశామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా, కోర్టుకు వెళ్లే ప్రమాదం ఉందని ఆయనే అసెంబ్లీలో చెప్పారంటే, న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిసి కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం? బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించకుండా, పార్టీ పరంగా 34 శాతం ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టడం మోసం కాదా? ఇచ్చిన హామీని అమలు చేయకుండా, కోర్టుల్లో ఎదురైన పరిణామాల తర్వాత కూడా బీసీలకు క్షమాపణ చెప్పకుండా పాలాభిషేకాలు చేయించుకోవడం బీసీలను వంచించడం కాక ఇంకేమిటి?

-మంత్రులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు?:

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి జీవోలు జారీ చేయడం, ఆ తర్వాత న్యాయస్థానాల్లో ఎదురైన పరిణామాలతో సమస్య పరిష్కారం కాకపోవడం, ఇప్పుడు పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం ద్వారా బీసీలను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తే చట్టబద్ధమైన హక్కులు వచ్చినట్లా, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వు చేసిన స్థానాల్లో అన్ని పార్టీల అభ్యర్థులకు, స్వతంత్ర అభ్యర్థులకు కూడా వర్తించేలా చట్టం ఉంటేనే నిజమైన న్యాయం జరిగినట్లా.. సమాధానం చెప్పాలి. బీసీలకు నిజంగా చిత్తశుద్ధితో న్యాయం చేయాలంటే పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్‌లో చేర్చే దిశగా ఎందుకు ప్రయత్నించడం లేదు? చంద్రబాబు ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లినా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం కోసం ఒక్కసారైనా గట్టిగా అడిగారా? కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సత్యప్రసాద్, పార్థసారథి వంటి నాయకులు న్యాయ నిపుణులతో చర్చిస్తామని చెప్పిన తర్వాత సాధించిన ఫలితం ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలి. బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా, కేబినెట్ సమావేశాల్లో కొత్త కొత్త రిజర్వేషన్ల లెక్కలు ప్రకటిస్తూ కాలయాపన చేయడం ఆపి, చట్టబద్ధమైన పరిష్కారం చూపాలి. బీసీలను ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వాడుకొని, ఆ తర్వాత వారి హక్కులను విస్మరిస్తే ఈ సమాజం మిమ్మల్ని ప్రశ్నించకుండా ఉండదు.

-జగన్ హయాంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం:

ఇన్నాళ్లూ బీసీలను ఎన్నిసార్లు మోసం చేసినా చెల్లుబాటవుతుందని చంద్రబాబు అనుకున్నారు, కానీ వైఎస్ జగన్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీలకు రాజకీయ గుర్తింపు, గౌరవం, ప్రాతినిధ్యం కల్పించి నోరు లేని కులాలకు సైతం మాట్లాడే అవకాశం ఇచ్చారు. జగన్ గారి హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు దాదాపు 50 శాతం వరకు రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకున్నారు; 13 మేయర్ పదవుల్లో తొమ్మిది, 13 జిల్లా పరిషత్ చైర్మన్ పదవుల్లో ఆరు, 636 ఎంపీపీ స్థానాల్లో 239, 84 మున్సిపల్ చైర్‌పర్సన్ పదవుల్లో 44 స్థానాలు బీసీలకు దక్కేలా ప్రాధాన్యం కల్పించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు నామినేటెడ్ పదవులు, నామినేటెడ్ పనుల్లో 50 శాతం అవకాశాలు కల్పించే చట్టాన్ని తీసుకొచ్చారు, ఆ చట్టం ఇప్పటికీ అమల్లో ఉంది. బీసీలకు రాజకీయంగా మాత్రమే కాకుండా విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లోనూ అవకాశాలు కల్పించేందుకు ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ బోధన, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, గ్రామ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా పేదలకు అండగా నిలిచారు. 2019లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఉపముఖ్యమంత్రి పదవుల్లోనూ ప్రాతినిధ్యం కల్పించిన జగన్ గారి విధానానికి, ఇప్పుడు ఒకే సామాజిక వర్గానికి ఉప ముఖ్యమంత్రి పదవి పరిమితం చేసిన చంద్రబాబు వైఖరికి మధ్య తేడాను బీసీ నాయకులు ఆలోచించాలి. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, వారి కోసం పనిచేసిన వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, మళ్లీ బీసీల పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలి. బీసీలకు చట్టబద్ధమైన 34 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు, వారికి దక్కాల్సిన రాజకీయ గౌరవం, హక్కులు సాధించే వరకు వైఎస్ జగన్ గారి నాయకత్వంలో వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగిస్తుంది. ఇప్పటికైనా బీసీ సమాజం ఈ మోసపూరిత రాజకీయాలను తిప్పికొట్టి వైఎస్సార్సీపీ వైపు నిలవాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.



స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి శ్రేణులు సమాయత్తం కావాలి


-ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో జూమ్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

-కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి.. సీఎం చంద్రబాబు నాయుడు

-బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ, కూటమి శ్రేణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ పరిశీలకులు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, కూటమి పార్టీల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రత్యర్థుల నుంచి వచ్చే దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టే అంశాలపై నాయకులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. కూటమి పార్టీల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసుకుంటూ అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించేలా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఎన్నికల్లో పార్టీపరంగా 34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల రాజకీయ సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు.



బాలిక విద్య, ఆరోగ్యం మహిళా ప్రగతికి రెండు కళ్ళు..... డీఎం అండ్ హెచ్ ఓ





అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

బాలికలంతా చదువుకుని, ఆరోగ్యంగా వర్ధిల్లుతే మహిళా ప్రగతి సుసాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆదివారం చైతన్య ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూరు శాతం అక్షరాస్యత సాధించడం, బాల్య వివాహాలు నిరోధించడం, బాలిక ఆరోగ్యం పెంపొందించడం ద్వారా మహిళా సాధికారత అన్ని రంగాల్లో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలతో ర్యాలీ నిర్వహించి, మానవ హరం ఏర్పాటు చేసి, బాలికా హక్కులు కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. లింగ నిర్ధారణ వరీక్షలు నిరోధించాలని, బాలికలను రక్షించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు , ఆర్బ్స్ కాలేజ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ బృందా, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు భానుజా, డివ్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజయభాస్కర్, ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్లప్ప, కిరణ్ కుమార్, శ్రీరాములు, వలి, ఐసిడిస్ వర్యవేక్షకులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ...అవాంఛనీయ ఘటనలకు 'ఫుల్‌స్టాప్'..

రక్షణ సామగ్రితో సన్నద్ధమైన జిల్లా పోలీస్


-డిపిఓ ప్రాంగణంలో పోలీసు రక్షణ సంపత్తిని నిశితంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

-జిల్లాలో ఎన్నికల ప్రశాంత నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం...'వజ్ర', డ్రోన్లు, రక్షణ కవచాలను తనిఖీ చేసి సన్నద్ధం చేసుకోవాలని సూచనలి

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు త్వరలో జరుగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇందులో భాగంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయ (డి.పి.ఒ.) ప్రాంగణంలో పోలీసు శాఖ వద్ద ఉన్న అధునాతన ఆయుధాలు, రక్షణ సామగ్రి, వాహనాలను జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఐపీఎస్ పరిశీలించారు.ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎదుర్కొనేందుకు వీలుగా పోలీసుల సన్నద్ధతను జిల్లా ఎస్పీ స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ముఖ్యంగా స్టాక్ పొజిషన్‌పై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.





- పరిశీలించిన ప్రధాన సామగ్రి ఇదీ..

రక్షణ కవచాలులి : రోబోటిక్ డ్రస్, బాడీ ప్రొటెక్టర్లు, హెల్మెట్లు, పి.సి. లాఠీలు, పి.సి. షీల్డ్స్. ఉద్రేక నియంత్రణ ఆయుధాలు : వన్-వే, త్రీ-వే రకాల టియర్ స్మోక్ గ్రనేడ్స్, స్టన్ గ్రనేడ్స్, స్టన్ షెల్స్, మార్కర్ గ్రనేడ్స్, టియర్ గ్యాస్ మ్యునేషన్. ప్రత్యేక ఆయుధాలు : గ్యాస్ గన్స్,రైట్ గన్స్, రబ్బర్ పెల్లెట్స్. ప్రత్యేక వాహనాలు ం సాంకేతికత : వజ్ర, వాటర్ కేనన్ వాహనాలు, శక్తి వెహికల్స్, ట్రాఫిక్ నియంత్రణ ద్విచక్ర వాహనాలు, డ్రోన్లు మరియు అధునాతన కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్, కన్సర్టినా కాయిల్స్. లికన్సర్టీనా కాయిల్స్ ను లోతుగా వరిశీలనలి : త్వవసర సమయాల్లో నిరసనకారులు, అల్లరిమూకలు సృష్టించే అలజడులను అడ్డుకోవడానికి మరియు ఎన్నికల కౌంటింగ్ ప్రదేశాలలో హద్దులకు మరియు సున్నితమైన ప్రాంతాల్లోకి చొరబడకుండా తక్షణ భద్రతా కవచంగా వనిచేసే 'కన్సర్టీనా కాయిల్స్' పనితీరును ఎస్పీ పరిశీలించారు." ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల సమర్థవంతమైన నిర్వహణకు పోలీసు సిబ్బందిని అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అవసరమైన సామగ్రిని నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ కరుణాసాగర్ రావు, ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమరానికి పోలీస్ బందోబస్తు సిద్ధం

-జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల తనిఖీ

-అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

-- జిల్లా ఎస్పీ జగదీష్ IPS





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 11 :

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా పోలీస్ యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులు, సిబ్బంది తమ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల సజావుగా నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా వలు గ్రామాల్లో ప్రజలతో పోలీస్ అధికారులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించుకునేలా గ్రామీణులకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడవద్దని... ప్రలోభాలకు లొంగకుండా చట్టాన్ని గౌరవించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. అల్లరిమూకలపై కన్ను.. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నించే అల్లరిమూకలు, సమస్యాత్మక వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా పూర్తయ్యేలా పటిష్టమైన బందోబస్తుతో పాటు ముందస్తు నివారణ చర్యలు (బైండోవర్లు) చేవడుతున్నట్లు స్పష్టం చేశారు

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710